నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 05, జనవరి 2023 | 16 పేజీలు





# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నాగార్జునసాగర్, జనవరి 4 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలు పేద ప్రజలకు చేరువ చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుంటున్నట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జి.జగదీష్‌రెడ్డి తెలిపారు. బుధవారం నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ మున్సిపాలిటీలోని కమలానెహ్రూ దవాఖానాలో 75లక్షల రూపాయల

2లో...

2లో...

# ఇప్పటికీ ఉచిత బియ్యం..

## 5 కిలోలే

ఉచిత బియ్యం పంపిణీకి కేంద్రం నిర్ణయం
రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాని ఆదేశాలు
నేటి నుండి రాయితీ బియ్యం పంపిణీ

చిట్యాలరూరల్, ప్రభాతవార్త: రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా ప్రతి నెలా ఇచ్చే బియ్యం పంపిణీకి సంబంధించి ఇంకా రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రాలేదు. కరోనా కష్టకాలంలో ఉపాధి దెబ్బతిని ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకునేందుకు కేంద్రం ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం కింద బియ్యాన్ని ఉచితంగా అందజేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 5కిలోలు మాత్రం పంపిణీ చేసేందుకు ఉత్తర్వులు వచ్చాయి.



ఇది వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పది కిలోల బియ్యం ఉచితంగా కార్డుదారులకు అందజేశారు. గతేడాది డిజెంబర్ వరకు మాత్రమే బియ్యం ఇవ్వాలన్న నిర్ణయం ఉండగా.. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఏడాది పాటు పొడిగించింది. రెవెన్యూ లెక్కల ప్రకారం మండలంలో 16,383 రేషన్ కార్డులు ఉన్నాయి. గత డిసెంబర్ నెలకు 452.214 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ జరిగాయి. తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లో ఒకోక యూనిట్‌కు 10 కిలోల చొప్పున గత కొన్ని నెలలుగా ఆ రూపాయి కూడా తీసుకోకుండా ఉచితంగానే పంపిణీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నాలుగులో విడత కోవిడ్ ప్రారంభమవుతున్న ప్రస్తుత రుణంలో పేద ప్రజలకు మరో ఏడాది పాటు ఆహార భద్రత కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ మేరకు ఉచిత బియ్యం పంపిణీ

2 లో..

## మెడ్‌వెస్ట్ గ్రానైట్ క్వారీలో నిబంధనలు..

# ఉల్లంఘన?

నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు
క్వారీ భూములకు రైతుబంధు
లోకాయుక్తను ఆశ్రయించిన ఫిర్యాదుదారుడు
లోకాయుక్త ఆదేశాలతో పలుమార్లు అధికారుల తనిఖీలు, విచారణ
మూడు గ్రామాలకు న్యాయం జరిగేనా?

కోదాడ రూరల్, ప్రభాతవార్త

మండల పరిధిలోని చిమిర్యాల గ్రామ శివారులో గల మిడ్ వెస్ట్ గ్రానైట్ క్వారీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని గ్రామానికి చెందిన సోషల్ వర్కర్ కొండా పూర్ణచందర్‌రావు సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామ పరిధిలో ఉన్న మిడ్‌వెస్ట్ క్వారీకి గ్రామపంచాయతీ అనుమతి లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంబంధిత గ్రామపంచాయతీలకు చెల్లించాల్సిన పన్నులు చెల్లించడం లేదని, క్వారీ భూములు నాలా కన్వర్షన్ కాలేదని, సంబంధిత భూములకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధు డబ్బులు తీసుకుంటున్నారని, క్వారీలో ప్రభుత్వ



2 లో..



## యాదాద్రీశుడి సేవలో రాచకొండ నూతన సీపీ దేవేంద్రసింగ్ చౌహాన్

16లో...

# ఇసుకాసురులు

## యథేచ్ఛగా దందా
## పట్టించుకోని అధికారులు

మోతె, ప్రభాతవార్త: మండలంలోని కూడలి, రావికుంట తండా, రంగాపురం తండా, ఉర్లుగొండ, తుమ్మగూడెం గ్రామాల గుండా పాలేరు వాగు ప్రవహిస్తుంది. వర్షాలకు తోడు ఎస్సారెస్పీ నీటితో చెరువులు, కుంటలు అలుగు పారడంతో పాలేరు వాగు నీటి ప్రవాహంతో కళకళలాడుతుండేది. గత కొన్ని రోజులుగా వర్షాలు కురవకపోవడంతో వాగులో నీటి ప్రవాహం తగ్గిపోయి, ఇసుక మేట వేసిన ప్రాంతం తేలడం స్థానిక ఇసుకాసురులకు కలిసివచ్చింది. దీంతో వాగులోకి ర్యాంపులు వేసుకొని యథేచ్ఛగా పగలు, రాత్రి తేడా లేకుండా బహిరంగంగానే పదుల సంఖ్యలో ట్రాక్టర్ ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు.

ఉర్లుగొండ నరసింహాపురం గ్రామాల మధ్య ఉన్న వాగులో చేపల వేటకు ఉపయోగించే తెప్పలు వేసుకొని వెళ్లి 10 అడుగుల లోతు ఉన్న నీటిలో మునిగి ఇసుక తెస్తున్నారు. వంతెన పిల్లర్ల వెంబడి ఇసుకను తోడేయడంతో వంతెన పటుత్వం కోల్పోయి బ్రిడ్జి దెబ్బతింటుందని వాగు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ముందస్తు



2 లో..

## మెడ్‌వెస్ట్ గ్రానైట్ క్వారీలో నిబంధనలు ఉల్లంఘన?

(మొదటి పేజీ తరువాయి..)

నిబంధనల పరిమితికి మించి తవ్వకాలు నిర్వహిస్తున్నారని ఫిర్యాధుదారుడు ఆరోపించారు. కాగా క్వారీ నుండి అధిక లోడుతో వెళ్తున్న భారీ వాహనాలు గ్రామాల గుండా వెళ్లి రహదారులు ధ్వంస ం అవుతున్నా క్వారీ యాజమాన్యం పట్టించుకోవడం లేదని, రహదారులలో అరకొర మట్టి పోసి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. కా ్వరీ బ్లాస్టింగ్‌లో వచ్చిన ఉపయోగం లేని రాళ్లను మున్నేరు వాగు ఒడ్డున పడేస్తున్నారని, దాని వలన భవిష్యత్‌లో మున్నేరు వాగు వరద ప్రవాహంతో పంట పొలాలు మునిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీలో బ్లాస్టింగ్ వలన చుట్టుపక్కల పొలాల్లో రాళ్లు పడుతున్నాయని, నిబంధనలకు మించి బ్లాసింగ్ చేయడం వలన అధిక శబ్దంతో దగ్గరలో ఉన్న తండాలో ఇళ్లు బీటలు వారుతున్నాయని తెలిపారు. మిడ్ వెస్ట్ క్వారీపై ఈ సమస్యలన్నింటిని సంబంధిత అధికారులకు తెలియజేసినా స్పందించకపోవడంతో లోకాయుక్తను ఆశ్రయించినట్లు తెలిపారు. లోకాయుక్త ఆదేశాల మేరకు గత సంవత్సరం డిసెంబర్ 20వ తేదీన స్థానిక ఆర్డీవో, తహసీల్దార్ బృందం క్వారీలో విచారణ నిర్వహించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఫిర్యాధుదారుని ఫిర్యాధు మేరకు సంబంధించిన అంశాలన్నింటిపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు ఆర్డీవో కిషోర్‌కుమార్ మీడియా సమావేశంలో తెలిపారు. కాగా మంగళవారం ఉమ్మడి జిల్లా విజిలెన్స్ డిఎస్పీ కరుణాకర్‌రెడ్డి, మైనింగ్ ఆర్ఐ కృష్ణంరాజు, విజిలెన్స్ ఎస్ఐ గౌస్ బృందం మరొకసారి మిడ్‌వెస్ట్ క్వారీలో విచారణ నిర్వహించారు. ఈ విచారణలో సంబంధిత అధికారులు మిడ్ వెస్ట్ ప్రాంగణంలో కా ్వరీ సిబ్బందితో కలిసి భోజనాలు చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనప్పటికీ పరిమితులకు మించి క్వారీ తవ్వకాలు జరుపుతున్నారని బ్లాసి ్టంగ్‌తో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని, పరిసర గ్రామాల్లోని ఉద్యోగులకు దామాషా ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గ్రామపంచాయితీలకు రావాల్సిన పను ్నలను, జరుగుతున్న పనులను ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాధుదారుడు అధికారులను కోరారు. పరిసర గ్రామాల్లో ఉన్న నిరుద్యోగులు దామాషా ప్రకారం నిబంధనల ప్రకారం తమకు గ్రానైట్ క్వారీలో ఉద్యోగావకాశాలు కల్పించాలని అందుకు ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఇప్పటికీ ఉచిత బియ్యం ఐదు కిలోలే...

(మొదటి పేజీ తరువాయి..)

ప్రక్రియ ఆయా కార్డుదారులకు ఊరటనివ్వనుంది. నేటి నుండి బియ్యం పంపిణీకి అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది.

**రాష్ట్రం నుంచి రాని ఉత్తర్వులు:**

సాధారణ రోజుల్లో ప్రతి నెల ఒకటవ తేదీ నుంచి 15వ తేదీ వరకు చౌక ధరల దుకాణాల్లో సరుకులు పంపిణీ చేస్తుంటారు. ఉచిత పంపిణీ మొదలయ్యాక ప్రతినెల 5వ తేదీ తర్వాతే పంపిణీ మొదలవుతుంది. ఉచిత బియ్యంపై కేంద్రం నుంచి ఉత్తర్వులు వెలువడిన రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో పంపిణీ ప్రక్రియలో ఆలస్యం అనివార్యంగా మారింది. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు కిలో బియ్యం రూ.3కే ఇస్తుండగా ఆ డబ్బులను తీసుకోకుండా పూర్తి ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలని తాజాగా నిర్ణయించినందున రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ కోటాతోనే సరిపెట్టనుందని తెలుస్తోంది. గతంలో మాదిరిగా 10 కిలోలు కాకుండా ఐదు కిలోలు ఉచితంగా ఇవ్వనున్నట్లు సమాచారం.

**మండలంలో 51,088 మందికి లబ్ది:**

మండల వ్యాప్తంగా 18 గ్రామపంచాయితీలు, పురపాలక సంఘం పరిధిలో చౌక దుకాణాలు 30 ఉండగా ఇందులో ఆహారభద్రత కార్డులు 15,368, అంత్యోదయ కార్డులు 1006, అన్నపూర్ణ కార్డులు 9 ఉన్నాయి. ఆయా కార్డుల వినియోగదారులు దాదాపు 51,088 మంది లబ్దిపొందనున్నారు. అంత్యోదయ, అన్నపూర్ణ కార్డుదారులకు 35 కిలోలు ఉచితంగా ఇవ్వనున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో లబ్దిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. కేంద్రం నుంచి పంపిణీ చేసి 5కిలోలకు ఉత్తర్వులు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు ఎలాంటి ఉత్తర్వులు జారీ కాలేదన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలతో ప్రజలు నిత్యావసర సరకులు కొనుగోలు చేయలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్న నేపథ్యంలో ప్రభుత్వమే రాయితీపై వంట నూనె, పప్పులు, గోధుమపిండి, ఇతర నిత్యావసర వస్తువులు రేషన్ దుకాణాల ద్వారా అందించాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**సన్న రకం బియ్యం ఇవ్వడంలేదు:**

చౌక దుకాణాల ద్వారా ఏడాది కాలంగా సన్న బియ్యం సరఫరా చేయడం లేదు. సన్న బియ్యమే పంపిణీ చేయాలని కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు పదేపదే చెబుతున్నా లబ్దిదారులకు దొడ్డువే ఎక్కువ సరఫరా అవుతున్నాయి. కొన్ని ప్రాంతాలలో సగం వరకే సన్నబియ్యం పంపిణీ కొనసాగుతోంది. అంతటా సన్నబియ్యం సరఫరా చేయాలని కోరుతున్నారు. గోదాముల నుంచి దొడ్డు బియ్యమే సరఫరా చేస్తున్నారు.

**ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు:**

**జక్కర్తి శ్రీనివాసులు, తహశీల్దార్, చిట్యాల**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత కొన్ని నెలలుగా రేషన్ లబ్దిదారులకు ఉచిత బియ్యాన్ని అందిస్తున్నాయి. డిసెంబర్‌తో ఆ గడువు ముగిసింది. తాజాగా ఏడాది పాటు కేంద్రం పొడిగిస్తున్నట్లు తెలిసిన రాష్ట్రం నుంచి ఇంకా స్పష్టమైన ఆదేశాలు రాలేదు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు సరైన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికైతే 5 కిలోలు ఉచితంగా పంపిణీకి చర్యలు చేపట్టారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

వ్యయంతో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని స్థా నిక ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సారథ్యంలో పేద ప్రజలకు రోజురోజుకు ప్రభుత్వ వైద్యం మరింత చేరువ అవుతుందన్నారు. చిన్న, చిన్న ఆరోగ్య సమస్యల నుంచి దీర్ఘకాలిక వ్యాధుల వరకు కూడా నయం చేసుకోవడానికి ప్రభుత్వ దవాఖానకు వచ్చే పరిస్థితి నెలకొందని గౌరవ ముఖ్యమంత్రి వైద్యాన్ని పూర్తిస్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా విస్తరించాలని పేద ప్రజలందరికీ ప్రభుత్వ వైద ్యం అందుబాటులో తీసుకరావాలనే ఉద్దేశ్య ంతోనే నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ ంలో డయాలసిస్ సెంటర్లను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. కమలానెహ్రూ దవాఖానలో ప్రారంభించిన డయాలసిస్ కేంద్రంలో రోజుకు 20మంది పేషంట్లకు డయాలసిస్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించుకున్నారు. అంతేకాకుండా డయాలసిస్‌కు కావాల్సిన వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 12 డయాలసిస్ కేంద్రాలను ప్రారంభించుకున్నామని తెలిపారు. అలాగే డయాలసిస్ పేషంట్లకు ఒకవైపు పెన్షన్ సౌకర్య ం కల్పిస్తూ గ్రామాల నుండి దవాఖానాకు వెళ్లుటకు ఉచిత బస్‌పాస్ సౌకర్య ం కల్పిస్తూ వారికి ఆదుకోవడానికి అన్ని రకాల ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాంత ప్రజలందరూ ఈ డయాలసిస్ కేంద్రాన్ని వినియోగించుకోవాలని అన్నారు. మంత్రి జగదీశ్‌రెడ్డికి ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త డా.మాతృ, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.కొండల్‌రావు, ఆసుపత్రి సూపరిండెంట్ డా.భానుప్రకాష్, స్థానిక మున్సిపల్ చైర్మన్ కర్ణ అనూషరెడ్డి పాల్గొన్నారు.

## ఇసుకాసురులు

(మొదటి పేజీ తరువాయి..)

అనుమతులు తీసుకోకుండా రవాణా చేస్తున్న అధికారులు, పోలీసులు చోద్యం చూస్తున్నారు. పాలేరు వాగు సరిహద్దు ప్రాంతంలో ఉండడంతో ఇక్కడ నుంచి ఇసుకను తరలించి రహస్య ప్రాంతాల్లో డంపు చేస్తూ రాత్రి వేళల్లో తిరుమలాయపాలెం మండలం, కూసుమంచి మండలాలకు ట్రాక్టర్లతో రవాణా చేస్తున్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ నూతనంగా బాధ్యతలు స్వీకరించడం, అదనపు బాధ్యతగా తహశీల్దార్‌కు వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్లు ఉండడం ఇసుకాసురులకు కలిసి వచ్చింది.

**సామాన్యుడిపై భారం:**

సమీప గ్రామాలకు ఇసుకను తరలించేందుకు 6 వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. దీంతో ఖర్చులు భరించలేక సామాన్యులకు సొంతింటి కల నెరవేయడం లేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**ఇసుక తరలిస్తే చర్యలు :**

**తహశీల్దార్ మోతె**

పాలేరు వాగుపై ఎవరికి అనుమతులు ఇవ్వబడవు. ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు. గ్రామాల్లో నిల్వ ఉన్న దంపులను గుర్తించి సీజ్ చేస్తాం. కఠినంగా వ్యవహరిస్తాం.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-మున్నూరు కాపు భవన నిర్మాణానికి రూ.1 కోటి నిధులు**

**-మణుగూరులో మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో ప్రభుత్వ విప్ రేగా**




*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 4:*

అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం రాత్రి మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నింటా మున్నూరు కాపులకు పెద్ద పీట వేస్తుందన్నారు. గతంలో మున్నూరు కాపులు బలంగా ఉన్నప్పటికీ ఏ రాజకీయ పార్టీ గుర్తించలేదని మొట్ట మొదట సీఎం కేసీఆర్ గుర్తించారన్నారు. కాపులు ఐక్యంగా కలిసి కట్టుగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అన్ని వేళలా బీఆర్ఎస్ పార్టీ మున్నూరు కాపుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందన్నారు. మణుగూరు మండలం మున్నూరు కాపు సంక్షేమ భవనానికి రూ.1 కోటి నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పినపాక నియోజకవర్గం మున్నూరు కాపుల సంఘం కో ఆర్డినేటర్ వలసాల వెంకటరామారావు, మణుగూరు మండల అధ్యక్షులు వన్నం కృష్ణమోహన్, కార్యదర్శి గాండ్ల సురేష్, మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఎడవల్లి వెంకటయ్య, పసునూరి ఉప్పలయ్య, బత్తుల శ్రీను, గువ్వ రాంబాబు, బడే రామ్మోహన్, పోట్ల ముత్తయ్య, కాసర బాద రమేష్, పెండ్యాల నాగేశ్వరరావు, మామిడిపల్లి శ్రీనివాస్, ప్రసాద్, బత్తిని రాంచందర్, ఏనుగుల శ్రీను, సాయిబాబా, మదాసు అరవింద్‌కుమార్, కొండయ్య, కర్ర వెంకన్న, గాజుల నరేష్, ఆర్.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ గాజుల రమ్య, వార్డు సభ్యులు అడబాల సత్యవతి, పాకాల రమాదేవి, లక్ష్మీ, పుప్పాల సరిత, సాయి చరణ్, కాట్రగడ్డ సురేందర్‌పటేల్, నాగేశ్వరరావు, పూజారి చందు, గండ్ల మల్లయ్య, జక్కం రంజిత్, ప్రవీనన, పొట్ట శేఖర్, నర్రా రంజిత్, బొడ్డు ఏసుబాబు, తోట వెంకటేశ్వర్లు, పాలిశెట్టి సత్తిబాబు, కట్టా శ్రీనివాస్, గాండ్ల అశోక్, బూర్గంపాడు నాయకులు వారాల వేణు, అశ్వాపురం నాయకులు ఆశా శ్రీను, ఉస అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రామయ్య నిత్యకళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# లీకవుతున్న మిషన్ భగీరథ పైపులు

**బురదమయమవుతున్న వీధులు**
**పట్టని అధికారులు**
**సమీక్షా సమావేశంలో సర్పంచ్‌ల ధ్వజం**

*నడిగూడెం, జనవరి 04 ప్రభాతవార్త*

గ్రామాల్లో మిషన్ భగీరథ పైపులు లీకవుతున్నాయి. నీరు గ్రామ వీధుల గుండా ప్రవహిస్తుండడంతో బురదమయంగా మారుతున్నాయి. అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ స్పందన లేకుండా పోతుంది. పైప్‌లైన్ లీకేజిలను నియంత్రించాలని పలుమార్లు చెప్పినప్పటికీ స్పందన లేకపోవడంతో బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మిషన్ భగీరథ సమావేశంలో సర్పంచ్‌లు అధికారులపై ధ్వజమెత్తారు. రామచంద్రాపురం సర్పంచ్ మంచికంటి వెంకటరెడ్డి, చాకిరాల సర్పంచ్ యాతాకుల వీరస్వామి, తెల్లబెల్లి సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య పలువురు సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. ట్యాంకుల నిర్మాణం చేపట్టినప్పటికీ ఉత్సవ విగ్రహాలుగా మిగిలాయన్నారు. నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని పేర్కొన్నారు. కొన్ని వార్డులకు నీరు సరఫరా అయితే మరికొన్ని



వార్డులకు అందని పరిస్థితి నెలకొందన్నారు. ప్రధానంగా నిర్వహణ లోపం కారణంగా అనుకున్న లక్ష్యాలు సాధించలేకపోతున్నట్లు అభిప్రాయపడ్డారు. నల్లాలు బిగించకపోవడం, ఉన్నప్పటికీ స క్రమంగా పనిచేయకపోవడంతో ప్రజల నుండి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించకపోవడమే సమస్యలకు కారణమన్నారు. కరివిరాల, వెంకట్రాంపురం గ్రామాల్లో ఇంత వరకు మిషన్ భగీరథ నీరు సరఫరా జరగడం లేదు. నారాయణపురం గ్రామంలో కొని ్న వీధులకు నీరు సరఫరా అయితే మరికొన్ని వీధులకు నీరందని పరిస్థితి నెలకొంది. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మిషన్ భగీరథ పైప్‌ల లీకేజి, నీటి సరఫరా విషయమై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సమీక్షా సమావేశం నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. 15 రోజుల్లో సమస్యలను పరిష్కరించాలని ఎంపిపి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, వైస్ ఎంపిపి బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ వెంకటేశ్వర్లు, ఇంట్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాపారావు, ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, సూపరింటెండెంట్ సయ్యద్ ఇమాం, సర్పంచ్‌లు గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, పగడాల పద్మ ప్రభాకర్‌రరెడ్డి, చంద్రయ్య, మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెట్టెలు, దుప్పట్లు పంపిణీ

*నడిగూడెం, జనవరి 04 ప్రభాతవార్త*



స్థానిక సాంఘిక సంక్షేమ గురకుల బాలికల పాఠశాలలో బుధవారం విదా ్యర్థులకు పెట్టెలు, దుప్పట్లు, ఐడి కార్డులు ఎంపిపి యాతాకుల జ్యోతి మధు బాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ పంపిణీ చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు ఉపయోగించుకుని విద్యార్థులు మంచిగా చదువుకోవాలన్నారు. అనుకున్న లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. ధన విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ ఎ. రవికృష్ణ, లెక్చరర్ ఎ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోదండరామస్వామి ఆలయంలో గోపూజ

*నడిగూడెం, జనవరి 04 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని బుధవారం గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుప్పావై, అభిషేక కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ అర్చకులు చక్రధరాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద ్ద ఎత్తున తరలివచ్చి పూజల్లో పాల్గొని గోదాదేవి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. గోపూజ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## పోలియో వ్యాక్సిన్ వేయించాలి

*నడిగూడెం, జనవరి 04 ప్రభాతవార్త*



చిన్నారులకు తప్పనిసరిగా పోలియో వ్యాక్సిన్ వేయించాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో చిన్నారులకు బుధవారం పోలియో చుక్కలు వేశారు. ఒకటిన్నర నెలలో మొదటి డోస్, మూడున్నర నెలలో రెండవ డోస్, 9 నెలలు దాటిన చిన్నారులకు బూస్టర్ డోస్ తప్పక ఇప్పించాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర ్కర్లను సంప్రదించాలన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త శ్రీదేవి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నర్సరీల పరిశీలన

*మునగాల, నవరి 04 ప్రభాతవార్త*



మండల పరిధిలోని బరాఖత్‌గూడెం, మునగాల నర్సరీలను ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న హరితహారం నాటికి మొక్కలు ఏపుగా పెరిగే విధంగా చూసే భాద్యత వనసేవకులపై ఉందన్నారు. ప్రతి ఇంటిలో మొక్కలు నాటేందుకు అందించాల్సిన భాద్యత ఉపాధి హామీ సిబ్బందిపై ఉందన్నారు. ఉపాధి హామీ సిబ్బంది పర్యవేక్షణలో మొక్కల సంరక్షణ భాద్యతలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఎంపీవో భూపాల్‌రెడ్డి, ఎపీవో శైలజ, ఈసీ కళ్యాణి, టిఎ శేఖర్, వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌వోసి చెక్ అందజేత

*చిట్యాల,4జనవరి,ప్రభాతవార్త :*



చిట్యాల మున్సిపాలిటీలోని 7వ వార్డుకు చెందిన పులిగిల్ల భిక్షంకు మంజూరు ఐన 2లక్షల ఎల్ఓసి చెక్కును బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య భిక్షం భాక్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి ,మున్సిపల్ వైస్‌చైర్మన్ కురెల్ల లింగస్వామి,ఇమ్మడి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పోరాట ఫలితంగా దిగివచ్చిన సైదయ్య కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం

*కోదాడ రూరల్, జనవరి 04 ప్రభాతవార్త*



బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌లో ఒకటి, ఐదవ తరగతిలో సీట్లు పొందిన దళిత విద్యార్థులకు జరిగిన అన్యాయంపై కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరిగిన పోరాట ఫలితంగా ఒకటవ తరగతిలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు 10వ తరగతి వరకు, 5వ తరగతిలో అడ్మిషన్ వారికి ఉచిత హాస్టల్ వసతితో పదవ తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తామని సైదయ్య స్కూల్ యాజమాన్యంతో చర్చించిన ఫలితంగా వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిఎస్పీ ఆధ్వర్యంలో మౌన ప్రదర్శన

*కోదాడ టౌన్, జనవరి 04 ప్రభాతవార్త*



బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫోన్ హ్యాక్ చేయడాన్ని నిరసిస్తూ బుధవారం పార్టీ నియోజవర్గ అధ్యక్షుడు కందుకూరి ఉపేందర్ ఆధ్వర్యంలో స్థానిక శకుంతల థియేటర్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు నల్లరిబ్బన్ ధరించి మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా భీమయ్యగౌడ్ మాట్లాడుతూ ఆరున్నర సంవత్సరాల ఐపిఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజా జీవితంలోకి వచ్చిన బహుజన నాయకుడి ఫోన్ హ్యాక్ చేయడం సిగ్గుమాలిన చర ్య అని అన్నారు. రోజు రోజుకు రాష్ట్రంలో బిఎస్పీ బలపడడం చూసి భయంతో ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గుండెపంగు రమేష్; సాలె రామారావు, చింతల రమేష్, కంభంపాటి శ్రావణ్‌కుమార్, శివమల్ల నాగమణి, ముదిగొండ నాగయ్య, చిరంజీవి, గణేష్, నవీన్, మహేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

*నడిగూడెం, జనవరి 04 ప్రభాతవార్త*



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలలో బుధవారం 2023 టిపిటిఎఫ్ క్యాలెండర్‌ను తహసీల్దార్ టి. నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు అంకితభావంతో విదా ్యర్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తొలిమెట్టు మానిటరింగ్ నోడల్ అధికారి డాక్టర్ వి. శరత్‌బాబు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభన్‌బాబు, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. భిక్షం, ఎండి మౌలానా, రామినేని సతీష్, సురేష్, కృష్ణయ్య, సత్యనారాయణ, గోవర్ధన్, గురుస్వామి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## భోదనా పద్ధతులను ఉపయోగించాలి

*నడిగూడెం, జనవరి 04 ప్రభాతవార్త*



ఉపాధ్యాయులు తరగతి గదిలో భోదనా పద్ధతులను ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో భోదించాలని జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు అన్నారు. బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టిఎల్‌ఎం మేళాను పరిశ్శీలించిన అనంతర ం ఆమె మాట్లాడారు. బొమ్మల సహాయంతో విద్యార్థులకు భోదిస్తే తొందరగా అర్థం చేసుకోగలుగుతారన్నారు. ఉపాధ్యాయులు తయారు చేసిన టిఎల్‌ఎం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి శరత్‌బాబు, శోభన్‌బాబు, నర్సింహరావు, కోటయ్య, భిక్షం, సతీష్, వీరబాబు, శ్రీనివాసరావు, రవీందర్, ఉపేందర్‌రెడ్డి, రంగయ్య, భద్రారెడ్డి, గోపిరెడ్డి, నర్సిరెడ్డి, సైదులు, రామారావు, గురుస్వామి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# విదార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకే తొలిమెట్టు



ఆత్మకూర్ఎస్, జనవరి 04, ప్రభాతవార్త: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తొలి మెట్టు కార్యక్రమాన్ని చేపట్టిందని అందులో భాగంగా ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మండల స్థాయి తొలిమెట్టు టీఎల్ఎం మేళను ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధించేందుకు పాఠాలు సులువ రీతిలో అర్థమయ్యేందుకు బోధన సామాగ్రి ఎంతో అవసరమని అన్నారు. మండల స్థాయిలో ప్రతి పాఠశాల నుండి నాణ్యమైన తక్కువ ఖర్చుతో కూడిన మన్నికైన బోధన సమగ్ర తయారు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. టీఎల్ఎంను ఉద్దేశించి మండల విద్యాధికారి దారాసింగ్ మాట్లాడుతూ బోధనోకరణాలతో విద్యార్థులకు బోధన సులభతరంగా ఉంటుందని, విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంపొందుతాయని, టీఎల్ఎంను ఉపయోగించి బోధిస్తే విద్యార్థులో ప్రత్యేక్ష అనుభవంతో పాటు అభ్యసన వేగం పెగురుతుందన్నారు. బొమ్మల ద్వారా బోదిస్తే విద్యార్థులు తొంద రగా అర్థం చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి, ఎంపీడీవో మల్సూర్ నాయక్, శ్రీదేవి, రంగాచారి, కృష్ణ, టీఆర్ఎస్ జిల్లా నాయకులు మరల చంద్రారెడ్డి, ఉపా ధ్యాయులు గోపగాని సుధా కర్, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ నాయుడు, జిల్లా జానయ్య, సుదర్శన్‌రెడ్డి, రఘు, ఆయా పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహాజన సోషలిస్ట్ పార్టీ జెండా ఆవిష్కరణ



మద్దిరాలు, జనవరి 04, ప్రభాతవార్త: మండల కేంద్రంలో బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద మహాజన సోషలిస్టుల పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి పాల్వాయి బాలయ్య మాదిగ అధ్యక్షతన మహాజన సోషలిస్ట్ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి కందుకూరి సోమన్న మాదిగ హాజరై జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగంలో సరైన వాటా లభించని అన్ని వర్గాల కులాల ప్రజలను కలుపుకొని వారిని రాజ్యదికారంలో భాగ స్వాములు చేయడానికి సామాజిక న్యాయ జెండా మీద ఏర్పడిందే మహాజన సోష్టలిస్టు పార్టీ అని తెలిపారు. ఇప్పటివరకు దేశాన్ని రాష్ట్రాన్ని పరిపాలించిన పార్టీలు మొత్తం అగ్రకుల భూస్వామ్య పెట్టుబడుదారి వర్గాల పార్టీలు కావడంవల్ల ప్రజల సామాజిక ఆర్థిక అస మానతులను తొలగించడంలో పూర్తిగా విఫలమైనవని తెలిపారు. వచ్చే శాసనసభ పార్లమెంట్ ఎన్నికల వరకు తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఒక బలమైన రాజకీయ శక్తిగా ఎదిగి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడానికి గ్రామ స్థాయిలో ఎమ్మెస్‌పి పార్టీని పూర్తిగా బలోపేతం చేస్తామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే మహానీయులు కలలు కన్నా సామాజిక ఆర్థిక అసమానతలు తొలిగే రాజ్యాధికార ప్రయాణాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ సీనియర్ నాయకులు కందుకూరు శ్రీనుమాదిగ, నూతనకల్ మండల ఇంచార్జి పాల్వాయి పరుశురాములు, అర్వపల్లి మండల ఇన్చార్జి బందెల శంకర మాదిగ, తుంగతుర్తి మండల ఇన్చార్జి కొండగట్టుల శ్రీనుమాదిగ, మురగుండ్ల వీరన్న, రాంపాక విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ పథకం దేశానికే ఆదర్శం

## ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

నూతనకల్, జనవరి 04, ప్రభాతవార్త: కళ్యాణలక్ష్మీ పథకం దేశానికే ఆదర్శమని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మీ పథకం లబ్దిదారులకు చెక్కుల పంపిణీలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో 28 రాష్ట్రాల్లో ఎక్కడ అమలు చేయని, ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. పేదింటి ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులను భారాన్ని కొంత తగ్గించడం కోసం తీసుకున్న ఈ నిర్ణయంను రానున్న రోజుల్లో దేశ ప్రజలందరికీ వర్తించే విధంగా సీఎం కేసీఆర్ ప్రయత్నాలు చేస్తన్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ రజాక్, ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జడ్పిటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, సర్పంచ్ల పోరం మండల అధ్యక్షులు చూడి లింగారెడ్డి, సర్పంచులు కొంపెల్లి రాంరెడ్డి, కోచర్ల బాబు బదావత్ సావిత్రి, చక్రదర్ గోరుగంటి ఉషారాం కిషన్‌రావు, ఎంపీటీసీలు గార్డుల రజవిత, మున్న మల్లయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు, పన్నాల సైదిరెడ్డి బాణాల సత్యనారాయణరెడ్డి, రేసు వెంకటేశ్వర్లు చురకంటి మధుసుదన్‌రెడ్డి, కనకటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహాజన సోషలిస్టు పార్టీతోనే బడుగులకు సామాజిక న్యాయం

కోదాడ టౌన్, జనవరి 04 ప్రభాతవార్త



మహాజన సోషలిస్టు పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కుతుందని ఎంఎస్‌పి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏపూరి రాజు అన్నారు. బుధవారం ఎంఎస్‌పి పదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మున్సిపాలిటీ వద్ద జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎంఎస్‌పి జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అంబేద్కర్ కలలు గన్న బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని సాధించుకుంటామన్నారు. గ్రామ స్థాయి నుండి అందరినీ కలుపుకుంటూ మహాజన సోషలిస్టు పార్టీని బలోపేతం చేసా _మన్నారు. వడ్డేపల్లి కోటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యలమర్తి రాము, పులి నాగేశ్వరరావు, సిద్దెల శ్రీను, మౌలానా, పిడమర్తి పెద వెంకట్రావ్, మల్లెపంగు సూరి, పిడమర్తి చిన్న వెంకట్రావ్, ఏపూరి సత్యరాజు, కుడుముల వెంకటి, గజ్జి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయాలి

## మాజీ ఎమ్మెల్యే మొలగూరి బిక్షపతి



ఆలేరుటౌన్, జనవరి 04, ప్రభాతవార్త: బీజేపీ అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే మొలగూరి బిక్షపతి బీజేపీ రాష్ట్ర నాయకులు సుధాగాని హరిశంకర్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లులు అన్నారు. బుధవారం స్థానిక వైఎస్ఎన్ గార్డెన్‌లో అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అధ్యక్షతన నియోజకవర్గం స్థాయి జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయి కార్యకర్తలు నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథాలు గడగడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభారీ కల్లెం రవీందర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యాక్షులు ఉట్కూరి అశోక్‌గౌడ్, యం. సుభాష్‌రెడ్డి, బయ్యని చంద్రశేర్, పక్కీర్ రాజేందర్‌రెడ్డి, పిసరి తిరుమల్‌రెడ్డి, బొట్టు అబ్బయ్య, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్, తునికి దశరథ తదితరులు పాల్గొన్నారు.

# యనగంటితండాలో 'దివీస్' ఉచిత మెగా పశువైద్య శిబిరం




చౌటుప్పల్, జనవరి 4 ప్రభాతవార్త: చౌటుప్పల్ మండలం యనగంటితండా గ్రామంలో దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని సర్పంచు కరంటోతు నర్సింహా నాయక్ ప్రారం భించారు. ఈ సందర్భంగా పశువైద్య అధి కారులు డా॥శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పశువులకు ఉచిత వైద్యం చేసి దివీస్ యాజమాన్యం సమకూర్చిన ఉచిత మందులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచు నర్సింహా నాయక్ మాట్లాడుతూ దివీస్ యాజమాన్యం గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలలు, మూగ జీవాల సంక్షేమానికి అందిస్తున్న తోడ్పాటు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులున్నారు.

# గ్రామ సభల ద్వారా లబ్దిదారుల ఎంపిక చేపట్టాలి

చౌటుప్పల్, జనవరి 4 ప్రభాతవార్త: చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల ఎంపిక కోసం గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్దిదారులను గుర్తించి వారికి అందించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సిపిఎం నాయకులు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం గ్రామానికి చెందిన 189 మంది దరఖాస్తులు చేసుకున్నారని, ఇటీవల దరఖాస్తుల దారుల సర్వే నిర్వహించి 120 మంది అర్హులుగా గుర్తించారు. లాటరీ పద్ధతిలో అర్హులను ఎంపిక చేస్తే నిజమైన అర్హులకు అన్యాయం జరుగుతుందని, గ్రామ సభల ద్వారా అర్హులను ఎంపిక చేసి వారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండు సైదులు, దండ అరుణ్‌కుమార్, మీసాల శ్రీను, జి.మహేష్, బోయ యాదయ్య తదితరులున్నారు.



## ఎమ్మెల్యే సైదిరెడ్డిని కలిసిన పలు శాఖల అధికారులు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 4 (ప్రభాతవార్త)



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని బుధవారం పలు శాఖల అధికారులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శాఖాపరంగా సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌పి ఈఈ శ్రీనివాస్, డీఈ దుర్గాప్రసాద్, దాసు, ఏఈ తుమ్మల శ్రీనివాస్,విద్యుత్ డీఈ వెంకటేశ్వర్లు, ఏడీఈ సక్రునాయక్, ఎస్‌టీవో సావిత్రి, పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

మేళ్ళచెరువు జనవరి 4 (ప్రభాతవార్త)



స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా శ్రీవిష్ణు సహస్రనామపారాయణములు, పంచామృతాభిషేకములు, తిరుప్పావై పాశురపఠనములు, పల్లకీసేవలు, హారతులు, భజనలు, విశేష అర్చనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాథుని నరసింహాచార్యులు, నల్లూరి తరుణాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సబ్ సెంటర్లను పరిశీలించిన డాక్టర్

తిరుమలగిరి జనవరి 4 (ప్రభాతవార్త)



తిరుమలగిరి మండలంలోని వెలిశాల, మాలిపురం సబ్ సెంటర్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మల్లెల వందనబుధవారం పరిశీలించారు. 9 నెలల నుండి 12 నెలల మధ్యన వేసే మూడు బూస్టర్ వ్యాక్సిన్లతోపాటు ఎఫ్ఐపివి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో బిచ్చునాయక్, డాక్టర్ సమంతారాణి, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూప కుమారి, లలిత వెంకటమ్మ, రజిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవార్డులు తెచ్చిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



చిట్యాల,4జనవరి,(ప్రభాతవార్త) :

ఉత్తమ బోధన ఉపకరణాలకు అవార్డులు తెచ్చిన ప్రాథమిక పాఠశాల ఇద్దరు ఉపాధ్యాయులు విజయలక్ష్మి, వనజలను బుధవారం ప్రధానోపాధ్యాయులు స్లీవమ్మ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా భవిత ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాదం భిక్షపతి, శ్రీదేవి, రూప,ఎస్ఎంసి చైర్మన్ గోలి బాస్కర్,మాదవిలు పాల్గొన్నారు.

## మీడియా అంటే ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేయాలి

### - ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ జనవరి 4 (ప్రభాతవార్త)

మీడియా అంటే ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్రక్టానిక్ మీడియా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు తెలంగాణ ప్రభుత్వం సుముఖంగానే ఉంటుందన్నారు. స్థానిక జర్నలిస్ట్ సోదరులకు ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికితీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్‌పార్టీ కార్మిక విభాగం అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్, జిల్లాటియుడబ్ల్యుజె హెచ్ 143 నాయకులు ధూళిపాల శ్రీనివాస్, కామళ్ల క్రాంతి, త్రిపురం నర్సింహారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు



రమేష్‌రెడ్డి, అశోక్, బోయినపల్లి నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, షేక్ సైదా, లక్ష్మణ్, తండు వెంకన్న, నరేష్‌కుమార్, నాగరాజు, శివ,వెంకటేష్,రవి, హిందుజ, గురవయ్య, పెదబాబు, ఉపేందర్, గోపిరెడ్డి, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అధ్యక్షుని వీడియో ప్రసంగాన్ని విజయవంతం చేయాలి

తిరుమలగిరి జనవరి 4 (ప్రభాతవార్త)

ఈ నెల 7న అర్వపల్లిలో ఏర్పాటు చేసిన వీడియో స్క్రీన్‌లో బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డ ప్రసంగం తిలకించి విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ కడియం రామచంద్రయ్య, ఎర్రబెల్లి ప్రదీప్‌లు చెప్పారు. బుధవారం మండల కేంద్రంలో బిజెపి కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి పార్టీ బలోపేతం చేయడానికి నడ్డా సలహాలు, సూచనలు ఇస్తారని చెప్పారు. రాష్ట్రంలో కొనసాగుతున్న కెసిఆర్ నిరంకుశ కుటుంబ పాలన



అంతం చేయాలని ఆయన చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్లి విజయవంతం చేయాలని సూచించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను, టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఇసుక దందా, భూమాఫియాను ప్రజలలోకి తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. అప్పుల ఊబిలోకి తీసుకువెళ్లిన తెలంగాణను అందరం కలిసి కాపాడదామని చెప్పారు. రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకు రావడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బంగారు స్వామి, సోమిరెడ్డి, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బోధన ఉపకరణాలతో సులభతర విద్యాబోధన

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 4 (ప్రభాతవార్త)

విద్యార్థులకు బోధన ఉపకరణాలతో సులభతర విద్యాబోధన ద్వారా విద్యార్థుల స్థాయిని పెంపొందించవచ్చని జిల్లా సెక్టోరియల్ అధికారి జనార్ధన్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంప్ జిల్లా ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండలస్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా నిర్వహించారు. ఈ మేళాలో మండలపరిధిలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభతర బోధనకై తయారు చేసిన బోధన ఉపకరణాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిపి



గూడెపు శ్రీనివాస్, ఎంఈవో సైదానాయక్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ నోడల్ అధికారులు నలబోలు శ్రీనివాసరెడ్డి, రామదుర్గ, ఇరిగెల కోటిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిఆర్‌పి సైదులు, బ్రహ్మం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### ..... పిల్లి రామరాజు యాదవ్

తిప్పర్తి,4జనవరి,(ప్రభాతవార్త) :



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని నల్లగొండ టౌన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు,ఆర్‌కెవిఎస్ ఫౌండేషన్ చైర్మన్ , కౌన్సిలర్ పిల్లి రామరాజుయాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్‌కెవిఎస్ ఫౌండేషన్ చేపట్టిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనియువకులతో కలిసి ఏర్పాటుచేసిన క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రామరాజు యాదవ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దృఢత్వాన్నిఇస్తాయని , గెలుపు ఓటములు సహజమని రెండు సమానంగా స్వీకరించాలని అన్నారు. యువత క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బైరగోని శ్రీనివాస్, గుండెబోయిన సాగర్; గుండు జాని, మహేష్, రవివర్మ, మధు, శ్రీనివాస్‌గౌడ్, పాష, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నాయకులు రామనర్సింహారెడ్డి మృతి పార్టీకి తీరనలోటు

### ...... సంతాపం తెలిపిన జూలకంటి రంగారెడ్డి

తిప్పర్తి,4జనవరి,(ప్రభాతవార్త) :

తిప్పర్తి మండలం ఎర్రగడ్డగూడెం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు పులిచింతల రామనర్సయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు.ఆయన పార్టీకి తీరని లోటని మాజి శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం రామనర్సయ్య పార్థీవ దేహానికి జూలకంటి రంగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుదాకర్‌రెడ్డి, నాయకులు పుచ్చకాయల నర్సిరెడ్డి, నన్నూరి వెంకటరమణారెడ్డి, మన్నెం భిక్షం, బిరెడ్డి సీతారాంరెడ్డిలు పూలమాలలు వేసి జోహార్లుఅర్పించారు.వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. రామనర్సయ్యపార్టీకి చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో కంది దామోదర్‌రెడ్డి, గంజి రాములు తదితరులు ఉన్నారు.



# క్రీడలలో ప్రతి ఒక్కరూ రాణించాలి

**..... ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*చందంపేట,4జనవరి,ప్రభాతవార్త:*



క్రీడలలో ప్రతి ఒక్కరూ రాణించాలని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం చందంపేట మండలం గన్నేర్లపల్లి గేట్ వద్ద టిఆర్ఎస్ జిల్లా నాయకులు రమావత్ లాలు నాయక్ స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. క్రీడాకారులకు, కళాకారులకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. అనంతరం లాలునాయక్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మత్యాలసర్వయ్య, పార్టీ నాయకులు రమావత్ మోహన్ కృష్ణ, యసాని రాజవర్ధన్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, కేతావత్ శంకర్‌నాయక్; గోసుల అనంతగిరి , బొద్దికూర మహాలక్ష్మయ్య, వీరరెడ్డి, నగిళ్ల మహేష్, శోబన్,రమేష్‌నాయక్ , కుమార్, గోవర్ధన్ రవి, శంకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

*చండూరు,4జనవరి,ప్రభాతవార్త :*



మండలంలోని కస్తాల గ్రామానికి చెందిన నందికొండ భూపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధినుండి మంజూరైన 60వేల రూపాయలచెక్కును బుధవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మమరబోయిన వెంకన్న అందజేశాంరు. ఆసుపత్రి ఖర్చులకు చెక్కు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దోటి శ్రీనివాసులు, సర్పంచ్ మెందుద్రౌపతమ్మ వెంకట్రామ్‌రెడ్డి, రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు , ఉప సర్పంచ్ ఉరుగుండలనం వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయితీ కోఆప్పన్‌సభ్యులు మెరుగు అంజయ్య, మెండు బ్రహ్మానందరెడ్డి,ఆకారపు రవి, మహిళా నాయకురాలుపందిరి రాద, జాల వెంకటేశ్వర్లు, కట్ట రామకృష్ణ, జల శంకర్, జిడ్డు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌యుటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

*చింతపల్లి,4జనవరి,ప్రభాతవార్త :*



చింతపల్లి మండలంలోని కుర్మెడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాద్యాయులు ఎ.వాణి టిఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మండలశాఖ అధ్యక్షులు గారె సంపత్ మాట్లాడుతూ ఉపాద్యాయుల సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటంలో టిఆఎస్‌యుటిఎఫ్ ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి హనుమంతు, సీనియర్ నాయకులు సత్యనారాయణ స్వర్ణకుమారి, శోభ, ఆనంద్‌బాబు,కొండల్,తస్లీమ్, ఉపాధ్యక్షులుబి. శ్రీనివాస్, కె.శశిరేఖ, పాఠశాల ఉపాద్యాయులు పద్మ, భాగ్యమ్మ, జవీర, సుమతి, సునామి, మాధవి, మేరి, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6న మంత్రి కెటిఆర్ రాక

**....సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**



*చండూరు,4జనవరి,ప్రభాతవార్త :*

స్థానిక చండూరు మున్సిపాలిటీలో శుక్రవారం పురపాలక ఐటి శాఖ మంత్రి కెటిఆర్ రాక సందర్భంగా బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి స్థల పరిశీలన చేశారు. చండూరు మున్సిపాలిటీ లోని అంగడిపేటలో భవాని ఫంక్షన్ హాల్ పక్కన మీటింగ్ జరుగనున్నదని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 30కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజిల శంకుస్థాపన జరుగునుందని అన్నారు.గతంలో ఉన్న ఎమ్మెల్యే ఏ ఒక్క పనిచేయలేదని ఆరోపించారు. ఉప ఎన్నికల్లో కెటిఆర్ ఇచ్చిన మాట ప్రకారం ఈ నెల 6వ తారీఖున రానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తోకల చంద్రకళ వెంకన్న, కోడి వెంకన్న, రాదిక శ్రీనివ్ కొండ్రెడ్డి యాదయ్య, నాగిళ్ల శంకర్, నల్లగొండ ఆర్‌డివో పులిపాటి ప్రసన్న, గండూరి జనార్ధన్, తేలుకుంట్ల జానయ్య, తేలుకుంట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సినీనటి,బిజెపి రాష్ట్ర నాయకురాలు కవితకు సన్మానం

**...... బిజెపి నాయకులు**

*చిట్యాల,4జనవరి,ప్రభాతవార్త :*




సినీనటి , బిజెపి రాష్ట్ర నాయకురాలు కవ ఇత ఇటీవల మిర్యాలగూడ నియోజకవర్గం పాలక్‌గా బాధ్యతలు చేపట్టిబుధవారం హైద్రాబాద్‌నుండి మిర్యాలగూడకు వెళులతున్న సందర్భంలో చిట్యాల పట్టణ కేంద్రంలో అల్పాహారానికి విచ్చేసిన సందర్భంగా ఆమెను బిజెపినాయకులు గుండాల నరేష్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించాఉ. ఈ కార్యక్రమంలో బిజెసి ఎస్సీమోర్చా రాష్ట్ర కార్యవరగ సభ్యులు మాస శ్రీనివాస్, కిసాన్‌మోర్చా రాష్ట్ర మాజి అధికార పత్రినిధి చికిలంమెట్ల అశోక్,నాయకులు కన్నబోయిన హరికృష్ణ యాదవ్, తదితరులు ఉన్నారు.

# విద్యార్థిని అభినందించిన సాంఘిక శ్త్రాసం ఫోరం అధ్యక్షులు

*తిప్పర్తి,4జనవరి,ప్రభాతవార్త :*

నల్లగొండపపట్టణంలోని కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన సాంఘిక శాస్త్రం టాలెంట్ పరీక్షలో తిప్పర్తి ప్రభుత్వ పాఠశాలకు చెందిన జెరిపోతుల శివ డివిజన్ స్థాయిలో ప్రధమ స్థానంలో నిలిచి ,జిల్లా స్థాయికి ఎంపిక అయ్యాడు.ఈ సందర్భంగా శివను జిల్లా సాంఘిక శాస్త్రఫోరం అధ్యక్షులు నల్లమేకల వెంకయ్య, పిఆర్‌టియు పత్రిక సంపాదక కార్యవర్గ సభ్యులు నరసింహనాయక్ స్వయంగా పాఠశాలకు విచ్చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలోఇ న్చార్జ్ ప్రధానోపాద్యాయులు చిటుప్రోలు సదానందం, అంజలిదేవి,తదితరులు పాల్గొన్నారు.



# మేళతో విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలు వెలికితీత

*రాజాపేట, జనవరి 04, ప్రభాతవార్త:*



రాజాపేట ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్‌టిఎల్ఎం మేళను ఎంపీపీ గోపగాని బాలమణి, ఎంపీడీవో కె. ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఎంఈఓ కృష్ణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశ్యాలల టీఎల్ఎం స్టాల్స్ పరిశీలించి వివరములు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ ఇటువంటి మేళలు విద్యార్థుల అంతర్గత సామర్ద్యాలను వెలుగు తీస్తాయని ఉపాధ్యాయుల బోధన ప్రక్రియలు మెరుగుపరుస్తాయి అని తద్వారా విద్యార్థులు అభ్యసన పలితాల సాధించడానికి దోహదం చేస్తాయని విద్యార్థులకు బహుళ ప్రయోజన కారి కాగలదు అని తెలిపారు. తదుపరి ఉత్తమ 20 టీఎల్ఎం లను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. తెలుగులో 5 ఆంగ్లంలో 5 గణితంలో 5పరిసరాల విజ్ఞానంలో 5 ఉత్తమ భోదన అభ్యసన సామాగ్రిని ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు.

# గ్రామాలలో ఇంటి పన్ను 100శాతం వసూలు చేయాలి

**డిఎల్‌పిఓ సాంబిరెడ్డి**



*మోతె, జనవరి 04, ప్రభాతవార్త:*

గ్రామాలలో కార్యదర్శులు ఇంటింటికి తిరిగి ఇంటి పన్ను వసూలు చేయాలని డిఎల్పిఓ సాంబిరెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో హరితహారం కార్యక్రమానికి నర్సరీలు సిద్ద చేయాలని, గ్రామాలలో ఇంటి పన్ను వసూలు చేసి గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేయాలని డిఎల్‌పిఓ తెలిపారు. కార్యదర్శులు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎంపీడీవో శంకర్‌రెడ్డి, ఎంపీవో హరిసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

*చింతలపాలెం జనవరి 4 ప్రభాతవార్త*




మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిఆర్ఎస్ నాయకుడు అమీర్‌సాబ్ సమక్షంలో 2023 టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడుశివరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉపాధా ్యయుల సమస్యలను వెంటనే పరిశీలించాలని, అదేవిధంగా పదోన్నతులు, ట్రాన్స్‌ఫర్లు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాబు, శ్రీనివాసచారి, హర్షవర్ధన్, మణికుమారి, బ్రహ్మయ్య, ప్రభాకర్, ఖాలిక్, దుర్గ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## దేప సరోజనమ్మ మృతి బాధాకరం

**...... ఎమ్మెల్యే రవీంద్రకుమార్**



*దేవరకొండ,4జనవరి,(ప్రభాతవార్త) :*

మండలంలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన దేప సరోజనమ్మ మృతి బాధాకరం అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం సరోజనమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వైస్ ఎంపిపి చింతపల్లి సుబాష్, ఎరుకుల యాదయ్య, దేప పద్మరెడ్డి, సర్పంచ్ అయ్యన్న, సర్వతాలు, చందునాయక్, బాద్యనాయక్, దేప సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శిక్షణ అభ్యర్థులకు పౌష్టికాహారం

*నల్లగొండ కల్చరల్,4జనవరి,(ప్రభాతవార్త) :*



నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో దేహదారుఢ్య పరీక్షలకు హాజరవుతున్న ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు గుత్తా వెంకట్ రెడ్డి ఎమెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత25రోజులుగా పోషకాహారం అందజేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం పౌష్టి కాహారాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దర్వేశిపురం ఆలయ మాజి చైర్మన్ కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి, మాజి మున్సిపల్ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్, అడిషనల్ పిఎస్ అమరేంద్ర మోహన్ , పిఏ రాంప్రసాద్, వెంకన్న, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తా సుఖేందర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు మైనార్టీ యువసేన

*నల్లగొండ కల్చరల్,4జనవరి,(ప్రభాతవార్త) :*



నల్లగొండ క్యాంపు కార్యాలయంలో మండల చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని బుధవారం నల్లగొండ జిల్లా మైనార్టీ సెల్ యువసేన ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎండి షరీఫ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి

**-రూ.4కోట్ల34లక్షల బిటిరోడ్డు పనులకు**

**శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు**

*మాడ్గులపల్లి, జనవరి 4 (ప్రభాతవార్త):*

మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామపంచాయతీ వయా పోరెడ్డిగూడెం, పాములపహాడ్ గ్రామపంచాయతీ బీరెల్లిగూడె ం వరకు రూ.4కోట్ల34లక్షల వ్యయంతో చేపట్టనున్న 10కిలోమీటర్ల బిటిరోడ్డు నిర్మాణ పనులకు బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ మోసిన్‌అలీ, మాడ్గులపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, వేములపల్లి పిఏసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, పాములపాడు ఎంపిటిసి యాతం కళింగరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనుగోటి చొక్కారావు, సర్పంచ్‌లు నాంపల్లి శ్రీశైలం, పోరెడ్డి కోటిరెడ్డి, యాతం లక్ష్మీనరేందర్‌రెడ్డి, మారుతి వెంకటరెడ్డి, అలుగుబెల్లి గోవిందరెడ్డి, మంగ యాదయ్య, కర్ర ఇంద్రారెడ్డి, ఆగా మహమ్మద్ అబ్జాల్, చింతకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కూరెళ్ల వెంకటాచారి, రాంరెడ్డి, సలీమ్, మున్నా, రామకృష్ణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి

*చింతలపాలెం జనవరి 4 (ప్రభాతవార్త*

నూతనంగా ఏర్పడిన మండలకేంద్రంలో 10వ తరగతి విద్యార్థుల కొరకు పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ మండల నాయకుడు షేక్ జియాలుద్దీన్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో విద్యార్థులతో కలిసి ఎంఈవో సైదానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా మండలం ఏర్పడిఆరు సంవత్సరాలు అయిన ప్పటికీ 10వ తరగతి విద్యార్థులకై పరీక్ష కేంద్రాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు.ప్రతి సంవత్సరం మండలంలోని తమ్మవరం హైస్కూల్ పరిసర ప్రాంతాల విద్యార్థులు, దొండపాడు హైస్కూల్ పరిసర ప్రాంతాల విద్యార్థులు



మండలకేంద్రం నుండి మేళ్లచెరువుకు పరీక్షలు రాయుటకు వెళుతున్నారన్నారు. ఈమండలంలోని విద్యార్థులకు పరీక్ష కేంద్రానికి వెళ్లుటకు సరైన వసతులు లేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తూ ఇబ్బందులకు గురవుతునా న్నరన్నారు. అంతే గాకుండా విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకొనుటకు కంగారుగా వెళుతుండటంతో పరీక్షలు సరిగా రాయలేకపోతున్నారని, మరికొంత మంది సమయానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతునా న్నరు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల భవిష్యత్ నాశనం కాకుండా ఉండేందుకు మండలకేంద్రంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంఈవోను కోరారు. వినతి అందించిన వారిలో చరణ్, సోహేల్, ఆది తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితులకు అండగా ప్రభుత్వం

**.... ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*దేవరకొండ,4జనవరి,(ప్రభాతవార్త) :*



భూనిర్వాసితులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నక్కలగండి రిజర్వాయర్ కింద ముంపుకుగురై ఇండ్లు భూములు కోల్పోయిన చందంపేట మండలం మోత్య తండాకు చెందిన రైతులకు 25లక్షల రూపాయలచెక్కును ఆయన అందజేసి మాట్లాడారు. రిజర్వాయర్ కింద ముంపుకు గురైన కుటుంబాలకు అన్ని వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. డిండి నక్కల గండి ప్రాజెక్టులు పూర్తి అయితే రాష్ట్రంలో ఎక్కువ రిజర్వాయర్లు ఉన్న నియోజకవర్గం అవుతుందని , సంక్షేమ అభివృద్ధిలో బిఆర్ఎస్ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో గోపిరాం, జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ రెడ్డి, రైతుబంధు అధ్యక్షులుఉజ్జిని విద్యాసాగర్‌రావు, రాజినేని వెంకటేశ్వర్‌రావు, పిఏసిఎస్ చైర్మన్ రాగార్జునరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ అర్జున్ సింగ్, కున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సావిత్రిబాయి పూలే అవార్డు పొందిన సౌజన్య,కవిత

**......ఘనంగా సన్మానించిన పాఠశాల ఉపాధ్యాయులు**

*కొండమల్లేపల్లి,4జనవరి,(ప్రభాతవార్త) :*

మంగళవారం జరిగిన రాష్ట్ర స్థాయి సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికై హైదరాబాద్‌లో అవార్డు పొందిన సౌజన్య, కవితలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం ప్రధానోపాధ్యాయులు మంద సత్య నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాస్, శ్రీనయ్య, కొర్ర లోక్యానాయక్ ,దేవకుమార్; అశోక్‌రెడ్డి, పనసింహాచారి, చంద్రయ్య, జనార్ధన్‌రెడ్డి, జగదీశ్,



శ్రీపతిరావు, అక్కిరెడ్డి వెంకటేశ్వర్లు, నల్ల నరసింహ, పూర్య, సైదా నాయక్; ఆదయ్య, అజహార్ అలీ, లింగారెడ్డి, పిజె.నరసింహారావు, సీతారాం, రాగ రాజు, కలమ్మ, సౌజన్య, ఉమామహేశ్వరి, సరస్వతి, సంపత్‌కుమార్, లక్ష్మ య్య, గిరి,శ్రీను, గోవర్ధన్ రెడ్డి, మంజుల సమీన్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించిన వేముల వీరేశం

*నకిరేకల్,4జనవరి,(ప్రభాతవార్త) :*

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పలువురు కుటుంబ సభ్యులను మాజి



ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కందుల స్వరూపను ఆయన పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని , ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా కాలువిరిగి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న 5వ వార్డుకు చెందిన పానుగంటి మురళిని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. 11వ వార్డుకు చెందిన చిట్టిపోలు స్వామి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ఏఎంఆర్‌పి కాల్వకు ఎమ్మెల్యే కంచర్ల ప్రత్యేక పూజలు

*తిప్పర్తి,4జనవరి,(ప్రభాతవార్త) :*

ఏ ఎమ్మార్పి డి37 సాగునీటి కాలువకు సంబందించి గుండ్లపల్లి వద్ద నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికలు తీయించి గంటల ఉచిత విద్యుత్ ఇస్తూ రైతుబంధు, రైతు భీమా అమలు చేస్తూ సిఎం కెసిఆర్ రైతుబంధువుగా మారారన్నారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు ,ఎంపిపి కరీంపాషా, జెడ్‌పిటిసి వంగూరి లక్ష్మయ్య, సింగిల్ విండో చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, పార్టీ నాయకులు బకరం వెంకన్న, ఐతగోని యాదయ్య, శంకర్, ఎంపిటిసి ఇరిగి సహదేవ్, స్థానిక సర్పంచ్ పంతంగి సరిత శ్రీనాథ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ తవిటి కృష్ణ, మహిళా అధ్యక్షురాలు కొప్పోలు విమలమ్మ నర్సిరెడ్డి, చంద్రయ్య, వెంకటగిరి ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గొర్ల పంపిణికి సర్వ సిద్దం

..... ప్రెస్ మీట్‌లో దూదిమెట్ల

బాలరాజు యాదవ్ వెల్లడి

.... జిల్లా కలెక్టర్‌తో సమావేశం



తిప్పర్తి,4జనవరి,ప్రభాతవార్త :
జనవరి 2వ వారంలోగా గొర్ల పెంపకందారుల అవగాహన సదస్సు నిర్వహిస్తామని రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ వెల్లడించారు. బుధవారం నల్లగొండ ఆర్అండ్‌బి గెస్టుహౌజ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డితో సమావేశం అదేవిదంగా జిల్లా వైద్యాధికారుల బృదంతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఆదేశాలతో జనవరి 2వ వారంలో యాదాద్రి భువనగిరి జిల్లా , నల్లగొండజిల్లా గొర్ల పెంపకం దారులకు అవగాహనా సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. మునుగోడు ప్రజలకు పంపిణికి సర్వం స్దిదమయిందని , బెనిఫిషర్ పద్దతి ద్వారా విడుదల చేసిన 93కోట్ల 73లక్షల 60వేల ఆదాయం 7661 మంది లబ్దిదారులను త్వరలో తీసుకెళ్లి వారికి నచ్చిన చోట గొర్రెలు కొనిచ్చే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. అర్హులైన అందరికి ప్రభుత్వం గొర్రెల పంపిణి చేస్తుందని గొర్లకాపరులెవ్వరూ అధైర్య పడవద్దని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ యాదగిరి , డా. విశ్వేశ్వర్‌రావు, జిల్లా యాదవ సంఘం ప్రతినిధులు ఎనప్. మల్లేష్ యాదవ్, చింతల సందీప్, వంగూరి ప్రశాంత్, కుంటిగొర్ల లింగయ్య, సుంకరబోయిన వెంకన్న, మోదాల రాంబాబు యాదవులతో పాటు బకరం వెంకన్న, పెరిక దివాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యవతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

.... బండ శ్రీశైలం

చండూరు/గట్టుప్పల్,4జనవరి,ప్రభాతవార్త :
కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వ వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి వ్యవసాయాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందని , చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. బుధవారం రాచకొండ గుట్టల్లో వల్గూరి శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించిన తేరేట్ పల్లి గ్రామ శాఖ సమావేశంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహాతో కలిసి ఏఅర్పటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కార్మికులను , రైతులను రోడ్డు మీద పడేసే చట్టాలను తీసుకువస్తున్నారని విమర్శించారు. ప్రజా వ్యతిరేక చట్టాలను సహించబోమని రైతు సంఘం తరుపున ఉధ్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ బిజెపి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వీర్యం చేసి మతాల మద్య చిచ్చు పెట్టే విదంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఈ సమావేవంలో నాయకులు కట్ట ప్రభాకర్, పగిళ్ల శ్రీను, అవ్వారి కొండయ్య, కట్ట శ్రీను, ఒర్సు వెంకన్న, అచ్చి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

-రూ.3లక్షల విలువైన స్థలం దానం చేసిన అనంతారెడ్డి

మాడ్గులపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:
మండలంలోని ఇస్కబావిగూడెంలో రూ.20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న గ్రామపంచాయతీ కార్యాలయం భవన నిర్మాణ పనులకు బుధవారం మిర్యాలగూడ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు శంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన రెండున్నర గుంటల స్థలాన్ని గ్రామానికి చెందిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కట్టా అనంతారెడ్డి దానం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మమహ్మద్ మోసిన్ ఆలీ, మాడ్గులపల్లి మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, వేములపల్లి పిఏసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, ఎంపిడిఓ దండ జితేందర్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ రాచూరి నరేష్, సర్పంచ్‌లు నిమ్మల గోవిందమ్మ, అలుగుబెల్లి గోవిందరెడ్డి, మారుతి వెంకట్‌రెడ్డి, పోరెడ్డి కోటిరెడ్డి, కర్ర ఇంద్రారెడ్డి, ఉప సర్పంచ్ పుట్ట మంజులభిక్షం, ఎంపిటిసి కనకారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి, టిడిపి నాయకులు నెల్లూరి దుర్గప్రసాద్, జడ రాములుయాదవ్, వల్లపుదాసు చంద్రయ్యతో పాటు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి సిఎం కెసిఆర్ కృషి

చిట్యాల రూరల్, జనవరి 04 ప్రభాతవార్త
భారతదేశ పల్లెలన్నింటిని సంక్షేమ గ్రామాలుగా తీర్చిదిద్దడమే కెసిఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండలంలోని ఎలికట్టె గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన శంఖుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానన్నారు. దేశానికి పల్లెలే పట్టుగొమ్మలు అనే నానుడికి సీఎం కెసిఆర్ ఆజ్యం పోసి అనేక నిధులను కేటాయించారని పేర్కొన్నారు. తెలంగాణ పల్లెల మాదిరిగా దేశమంతా అభివృద్ధి జరగాలన్న సంకల్పంతోనే బిఆర్ఎస్ పార్టీని తీసుకొచ్చారని తెలిపారు. ఎలికట్టె గ్రామాభివృద్ధి విషయంలో ఎక్కడా తగ్గకుండా అధిక నిధులు కేటాయించామని, ఇంకా అవసరమైన నిధులను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. అంతకు ముందు గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరి, ఎంపిడివో లాజర్, సర్పంచ్ ఉయ్యాల సత్తయ్యగౌడ్, ఎంపిటిసి గొలనుకొండ దశరథ, నాయకులు ఉయ్యాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

చింతపల్లి,4జనవరి,ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పక్కన గల వూరె సాలయ్య సహకారంతో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ నిర్వాహకులు తెలిపారు. అన్ని గ్రామాల క్రికెట్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ నెల 8వ తేదీన ప్రారంభంకానున్న ఈ టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి 20,116 రూపాయలు, ద్వితీయ 10,116 బహుమతిగా ప్రకటిస్తున్నట్లు ఆర్గనైజర్స్ వెంకటరమణ, శివ, ప్రసాద్, మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అలరించిన టిఎల్ఎం మేళా

డిండి, జనవరి 3 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఈజె గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు టిఎల్ఎం మేళాను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి మాధవరం సునీత జనార్ధన్‌రావు విచ్చేశారు. ఈ రోజు ప్రదర్శించిన టిఎల్ఎం మేళా అనేది తక్కువ ఖర్చుతో, అందరికి అందుబాటులో ఉన్న వస్తువులతో తయారు చేయడం అభినందనీయమన్నారు. టిఎల్ఎం అనేది తెలుగు,ఇంగ్లీష్,గణితం,పర్యావరణ విద్య బోధన చేయు సమయములో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బుసిపాక వెంకటయ్య, స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, ప్రతాప్ నగర్ సర్పంచ్ జరుపుల లక్ష్మీ తిరుపతి, ఎంఇఓ సామమ్యానాయక్ మండల నోడల్ ఆఫీసర్ రామ్‌రెడ్డి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్స్ పెంటావతి వెంకట్‌రెడ్డి యూనియన్ లీడర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోధన అభ్యాస మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే

తిరుమలగిరి జనవరి 4 ప్రభాతవార్త
తిరుమలగిరి మున్సిపాలిటీకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయివిద్యాబోధన అభ్యాస సామాగ్రి టిఎల్ఎం మేళాను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సులువుగా చదువు అర్ధమయ్యే విధంగా చిత్రాలనుసామాగ్రితో బోధన చేయడం విద్యార్థులకు ఉపయోగపడుతుందని చెప్పారు. వివిధ వస్తువులతో తయారు చేసిన ఛార్టులను, బోధనకు ఉపయోగపడే సామాగ్రిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నిధులురూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్, మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపిపి స్నేహలత, జడ్‌పిటిసి అంజలి, మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, ఎంపిడివో ఉమేష్‌చారి, తహసిల్దార్ రమణారెడ్డి, ఎంఈవో ఐ.శాంత య్య, మున్సిపల్ కమీషనర్ దండు శ్రీను, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# ఆర్వో ఎఫ్ఆర్ ధరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కె. శశాంక

మహబూబాబాద్, జనవరి 04, ప్రభాతవార్త:
అటవీ హక్కుల పట్టాల కొరకు స్వీకరించిన ధరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఆర్వోఎఫ్ఆర్ కార్యక్రమం ద్వారా బయ్యారం, గార్ల మండలాల్లో స్వీకరించిన క్లెయిమ్స్ పరిశీలనపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదేవిధంగా భూముల సంక్రమణ విధానం సమగ్రంగా పరశీలన చేసి పాత పహణీలను పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో కొమురయ్య, అధికారులు ఎర్రయక్క, కృష్ణమాచారి, నర్సింహమూర్తి, పున్నం చందర్, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్

<u>తుంగతుర్తి, జనవరి 04, ప్రభాతవార్త:</u>

సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. కళ్యాణ లక్ష్మీ పథకం ఆడబిడ్డలకు వరం లాంటిదని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో ముందంజలో ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఏ రాష్ట్రం కూడా అమలు చేయడం లేదని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం నేడు గ్రామాల స్వరూపం పూర్తిగా మారిపోయింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు. అనంతరం మండల పరిధిలోని దేవుని గుట్టతండా గ్రామపంచాయితీలో 20 లక్షల నిధులతో ఇటీవల నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. అంతేకాక మండల కేంద్రంలో 20 లక్షల నిధులతో ఎస్సీ కమిటీ హాల్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయనకు డప్పు సప్పులతో కోలాటాలతో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. కొందరు ఆయనను తమ భుజాలపై ఎత్తుకొని ఊరేగించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు, తాశీల్దార్ పుష్ప, ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్, ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ చైర్మన్ మట్టపల్లి శ్రీశైలంయాయదవ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాడికొండ



సీతయ్య, సర్పంచుల పోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, నాయకులు గుండెగాని రాములుగౌడ్, కటకం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బోధనోపకరణలతో విద్యార్థికి అధ్యయనం సులువు

<u>తుంగతుర్తి, జనవరి 04, ప్రభాతవార్త:</u>

విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు బోధనోపకరణాలు ఉపయోగపడుతాయని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోధనోపకరణల సామాగ్రి పదర్శనకు హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనోపకరణాలను ఓపికగా ప్రధర్శనలు తిలకించుతూ వాటి గురించి





ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శనలో 25 పాఠశాలలు పాల్గొనగా 168 బోధనోపకరణాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జ దీపికయుగందర్‌రావు, మండల విద్యాశాఖ అదికారి బి. లింగయ్య, ఉమ్మడి జిల్లా డీసీసీబి డైరెక్టర్ గుడిపాటి సైదులుతో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాగర్ నియోజకవర్గంలో ఎరుకుల అత్మగౌరవ సదస్సు

<u>హాలియా, ప్రభాతవార్త. జనవరి 4:</u>

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఎరుకుల అత్మగౌరవ సదస్సు ను త్వరలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఎరుకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రాక్షి నర్సింహా తెలిపారు. బుధవారం హాలియాలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించిన ఎరుకువల సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూతాటి రాములన్న, వ్యవస్థాఫకులు కుర్ర సత్యనారాయణ అదేశానుసారం సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. గిరిజన రిజర్వుడు స్థాణాల్లో ఎరుకుల కులస్థులకు ప్రాధాన్యత కల్పించాలని, ఎరుకువల సామాజిక వర్గం నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ స్థాణాలు ఏదో ఒకటి కల్పించాలన్నారు. గిరిజన బంధులో నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. అదే విధంగా ఎస్సీ రిజర్వేషన్లఓ విద్యా, ఉద్యోగ, రాజకయిాల్లో రాజ్యాంగపరంగా మావాటా మాకు కేటాయించాలనాఇ, డబుల్ బెడ్ రూం ఇళ్ల/, కార్పోరేషన్‌లు, కోచింగ్ సెంటర్లు, హాస్టళ్ల ఏర్పాటు చేయాలని డిమాండ్



చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి నల్లగొండ పద్మ, నియోజకవర్గ నాయకులు కూతాటి శ్రీను, రాజవరం ప్రతాప్, రుద్రాక్షి సాయిలు, రుద్రాక్షి వెంకటయ్య, ముత్య మాలాద్రి, వెలుగు యాదగిరి, బండమీది ప్రతాన్, మేడం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్ఎస్‌పీ అవిర్భావ దినోత్సవం

<u>హాలియా, ప్రభాతవార్త. జనవరి 4:</u>

మహాజన సోషలిస్ట్ పార్టీ 10వ అవిర్భావ దినోత్సవాన్ని హాలియా మున్సిపాలిటీ ప్రధాన సెంటర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్ఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ అడెపు నాగార్జునమాదిగ జెండాను అవిష్కరించి అనంతరం మాట్లాడుతూ పేదల బడుగు, బలహీన వర్గా మహాజనుల కోసమే గౌరవ మందకృష్ణమాదిగ నాయకత్వంలో అందులకు లిపిని కనుగొని విద్యను అభ్యసించుటకు కారుకలైన లూయిస్ బ్రెయిలీ పుట్టిన రోజున వికలాంగుల సమక్షంలో ఎమ్ఎస్‌పీ అవిర్భవించిందన్నారు. పార్టీని ఎసీన, ఎస్టీ, మైనార్టీ అగ్రవర్ణ పేదలు అదరించి రానున్న రోజుల్లో అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్ఎస్‌పీ




నాయకులు గడుసు సైదీష్‌మాదిగ, గార్లపాటి ప్రసాద్, అడెపు నవీన్, ఈగల కిరణ్, అడెపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్

<u>ఆలేరుటౌన్, జనవరి 04, ప్రభాతవార్త:</u>



ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పర్తి శంకరయ్య ఆధ్వర్యంలో డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందరెడ్డి యాదగిరిగుట్ట గొంగిడి నిలయంలో బుధవారం కలిసి పూలబోకేతో శాలువాతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేశ్, ఆలేటి అనిల్, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్‌ను సందర్శించిన యూత్ నాయకులు

<u>ఆలేరుటౌన్, జనవరి 04, ప్రభాతవార్త:</u>



ఆలేరు పురపాలక సంఘంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్మిస్తున్న 2 కోట్ల రూపాయల నిధులతో ముస్తాబవుతున్న సమీకృత మార్కెట్ ను బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షులు పూల శ్రవణ్ ఆధ్వర్యంలో బుధవారం యూత్ నాయకులు పనులను పరిశీలన చేస్తూ సందర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ కుండే సంపత్, వస్పరి బాలయ్య, దొంతుల ఎల్లేష్, ఎస్కె మహమూద్, పల్లె మహేష్, సంగి నాగరాజు, రాయపురం శేఖర్, కూళ్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని రక్షించాలిః ఎస్ఎఫ్ఐ




<u>హాలియా, ప్రభాతవార్త. జనవరి 4:</u>

గత రెండు రోజుల క్రితం హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణలో శుభ్రపరుస్న్ను క్రమంలో బయటపడిన కాకతీయ కాలం నాటి పురాతన విగ్రహా గుడికట్టకుండా స్థలాన్ని రక్షించాలని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ కోఎరారు. బుధవారం ఇట్టి విషయంపై డీఐఈవోకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బయటపడిన విగ్రహాన్ని భద్రపరచాలి, అర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌కు అందజేయాలి, లేదా వేరే ప్రాంతంలో ప్రతిష్ట చేయాలన్నారు. కుల, మతాలకతీతంగా పేద, మద్య, తరగతి విద్యార్థులు చదువుకునే విద్యాలయంలో దేవాలయం కట్టే అలోచన ఉంటే తక్షణమే విరమించుకోవాలన్నారు. స్వార్థాల కోసం కాకుండా విద్యార్థుల భవిష్యత్ ఉద్దేశించుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కొరే రమేష్, కళాశాల కమిటీ విద్యారునబుథలు చందు, నవీన్, శ్రీకాంత్, సాయి, రాణి, స్వప్న, విజయ, రేణుక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు లబ్దిదారుల యూనిట్లను పరిశీలించిన

## -జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎల్ శ్రీనివాస్



పెద్దఅడిశర్లపల్లి,జనవరి 04,ప్రభాతవార్త:
మండలంలోని రోళ్లకల్ గ్రామ పంచాయతీలో దళిత బంధు పథకం క్రింద లబ్దిదారులకు ముంజూరైన యూనిట్లను జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎల్ శ్రీనివాస్ బుదవారం నాడు పరిశీలించారు, గ్రామంలోని దళిత బంధు పథకం క్రింద లబ్దిదారులు ఏర్పాటు చేసిన కిరాణం షాపు,పాల డెయిరీ,ట్రాక్టర్లు యూనిట్లను ఆయన పరిశీలించారు.అనంతరం లబ్దిదారులతో మాట్లాడి వారికి నెలకు వస్తున్న ఆదాయంపై ఆరా తీసి వారికి సలహాలు సూచనలు చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ముఖ్య ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసిఆర్ ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం దళిత బంధు పథకమని ఆయన అన్నారు, రోలకల్ల్ గ్రామంలో దళిత బంధు పథకం ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులు సక్రమంగా వినియోగించుకుని ఆర్ధికంగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో మోహన్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యువజనోత్సవ పోటీలు



భువనగిరి టౌన్, జనవరి 04 ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆద్వర్యంలో జిల్లాస్థాయి యువజనోత్సవాలు భువనగిరి ఖిలా దగ్గర జరిగాయి. ఈ యువజనోత్సవాలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా జిల్లాస్థాయి యువజనోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, కోవిడ్ కారణంగా గత 3 సంవత్సరాలుగా ని ర్వహించడంలేదని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా ఈ సంవత్సరం ని ర్వహించడం జరిగిందని అన్నారు. బుధవారం జానపద నృత్యం, జానపద గీతం పోటీలు నిర్వహించి ప్రథమ స్థానం వచ్చిన గ్రూప్‌ను మాత్రమే రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో చాలామంది కళాకారులు ఉన్నారని, చాలా మంచిగా ప్రాక్టీస్ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, ఎంపిపి నరాల నిర్మలా వెంకటేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, జెడ్పిటిసి బీరుమల్లయ్య, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ధనంజనేయులు, డివైఎస్ఓ సిబ్బంది మురళి, జయ, రాజశేఖర్, రేణుక, కైసర్, రేణుక, శ్రీను, సిలివేరు సైదులు, వినోద్, హెరిటేజ్ కమిటీ మెంబర్ అంజయ్య, 200 మంది కళాకారులు పాల్గొనారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి టౌన్, జనవరి 04 ప్రభాతవార్త :
విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా



అధ్యక్ష,కార్యదర్శులు కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఇ ఆఫీస్‌లో డిఈకి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు వెంటనే పిఆర్సిని ప్రకటించాలని కోరారు. ఆర్టిజన్స్ కాంట్రాక్ట్ సర్వీసు మొత్తాన్ని కలుపుకొని సీనియార్టీని ఫిక్స్ 4వ ఆపరేటర్‌ను నియమించాలన్నారు. ఆర్టిజన్ ఉద్యోగుల సర్వీసును పరిగణలోకి తీసుకుని కన్వర్షన్ ఇవ్వాలన్నారు. ఆర్టిజన్ ఉద్యోగుల ప్రొవిజన్ వెంటనే విడుల చేయాలన్నారు. అన్ని స్థాయిల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఆర్టిజన్‌లు గుర్తించబడని 136 మందిని వెంటనే ఆర్టిజన్‌లుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాష, జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, బోడ బాగ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ల ఆద్వర్యంలో న్యు ఇయర్ వేడుకలు




భువనగిరి టౌన్, జనవరి 04 ప్రభాతవార్త :
భువనగిరి ఎస్ఐసి కార్యాలయంలో జాతీయ జీవిత భీమీ ఏజెంట్ల సమాఖ్య ఆద్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఏజెంట్ మిత్రులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న గడ్డం బాస్కార్‌ను ఏఏఓగా పదోన్నతి పొంది వెళ్తున్న సందర్భంగా భువనగిరి శాఖ లియాబి నాయకులు బ్రాంచ్ ఏజెంట్లు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గడ్డం బాస్కర్ మాట్లాడుతూ భువనగిరి బ్రాంచ్ యొక్క ఏజెంట్ మిత్రుల యొక్క స్నేహం ప్రేమానురాగాలు గూర్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బ్రాంచ్ అధ్యక్షులు కరకాల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గుగులోతు వెంకన్న, కోశాధికారి గజవెల్లి ప్రవీణ్‌కుమార్, డివిజన్ నాయకులు గద్దె నర్సింహ, అబ్బగాని వెంకట్, అన్నం వీరారెడ్డి, ఏదునూరి మేల్లేష్, పెంట చంద్రమౌళి, బొక్క రాంబాయి, వెంకటేశ్వర్లు, పకీర్ శ్రీశైలం రెడ్డి, లక్ష్మినారాయణ, అజయ్‌కుమార్, అంజయ్య, పరుశురాములు, ఆంజనేయులు, వాసుదేవ్, శ్రీనివాస్, చొక్కారెడ్డి, నరేందర్, మదుకర్, యాకూబ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రమౌళి చిత్రపటానికి నివాళులర్పించిన పలువురు నాయకులు

హాలియా, ప్రభాతవార్త. జనవరి 4:



హాలియా మున్సిపాలిటీ మూడవ వార్డుకు చెందిన మాజీ సీనియర్ జర్నలిస్ట్ కుక్కడాల చంద్రమౌళి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బుధవారం నిర్వహించిన దశదినకర్మలో పలువురు నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ రవికుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, కంకణాల నివేదితరెడ్డి, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, పురుషోత్తం తదితరులు అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతిని తెలియజేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, జూపల్లి శ్రీనివాస్, రమణారెడ్డి, యడవల్లి సోమశేఖర్, గడ్డం రమణయ్య, పల్‌రెడ్డి సత్యనారాయణరెడ్డి, బీజేపీ నాయకులు బీవీ రమణరాజు, కుక్కడాల అంజనేయులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపూర్ ప్రాజెక్టులో చేపలు పట్టుకోనివ్వాలని వినతి

భువనగిరి టౌన్, జనవరి 04 ప్రభాతవార్త :



బిఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో బుధవారం బస్వాపూర్ ప్రాజెక్టులో చేపట్లు పట్టుకోనివ్వాలని ఆర్డిఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ బిఎన్ తిమ్మాపురం గ్రామం, 1750 ఎరకాల భూములు పూర్తిగా బస్వాపురం ప్రాజెక్టులో మునిగిపోయాయి. అలాగే బస్వాపురం గ్రామానికి చెందిన భూములు కూడా మునిగిపోయాయి. దీంతో బస్వాపురం గ్రామానికి చెందిన మత్స్యకారులు బిఎన్ తిమ్మాపురం గ్రామ మత్స్యకారులపై దైర్జన్యం చేస్తూ చేపలు పట్టుకోనివ్వడంలేదని దీంతో తాము ఉపాధి కోల్పోతున్నామని తెలిపారు. మా గ్రామం కూడా ప్రాజెక్టులోనే మునిగిపోయింది. కాబట్టి మాకు ప్రాజెక్టులో చేపలు పట్టుకునే అవకాశం ఇచ్చి ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిన్నా కృష్ణ, మాజి ఎంపిటిసి జిన్నా మల్లేష్, వల్దాస్ రాజ్ కాళబైరవ, పిన్నం గణేష్, జిన్నా బాలయ్య, మల్లేష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి విగ్రహానికి పూజలు

భువనగిరి టౌన్, జనవరి 04 ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పెద్దచెరువులో మంగళవారం రాత్రి గు రు_త ెలియని వ్యక్తులు ఆం జనేయస్వామి విగ్రహాన్ని చెరువులో వేసి పోయారు. విగ్రహాన్ని చూసిన కొందరు వ్యక్తులు విగ్రహాన్ని బయటకు తీసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆంజనేయ స్వామి విగ్రహానికి పాలాభిషేకాలు చేసి భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షులు కడారి శివ యాదవ్, విహెచ్‌పి చామ రవీందర్, బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ రత్నాపురం బలరామ్, బిజెపి నాయకులు సుర్వి శ్రీనివాస్, మంగు నర్సింహ, రావుల సంతోష్ తదిరతులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల రాష్ట్ర సంఘర్ష యాత్రను జయప్రదం చేయాలి

**భువనగిరి టౌన్, జనవరి 04 (ప్రభాతవార్త) :** జనవరి 8న భువనగిరి టౌన్‌కు వస్తున్న ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల రాష్ట్ర సంఘర్షణ యాత్రను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డిలు కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం భువనగిరి టౌన్‌లో రైతు బజార్ వద్దగల కార్ అడ్డా వద్ద యాత్ర పోస్టర్‌ను స్థానిక కార్ అడ్డ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, నూతన మోటార్ వాహన చట్టం-2019ని సవరించాలని, కోరినచోట అడ్డాల స్థలాలు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జరిగే కార్మిక సంఘర్ష యాత్రలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. భువనగిరి, యాదగిరిగుట్ట, ఆలేరు ప్రాంతాల్లో యాత్ర వస్తున్నట్లు, ఈ యాత్రలో ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు యస్ వీరయ్య, పుప్పాల శ్రీకాంత్‌లు పాల్గొంటునారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యండి పాషా, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య, కార్ అడ్డా యూనియన్ ఉపాధ్యక్షులు రాములు నాయక్, ట్రాన్స్‌పోర్ట్ నాయకులు ఊమన్, సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, పోచయ్య, నారాయణ, నర్సిరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.



# యువ టీం ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణి

**భువనగిరి టౌన్, జనవరి 04 (ప్రభాతవార్త) :**



ఇన్ఫోసిస్ కంపెనీ వారి మమత ట్రస్ట్ సమకూర్చిన స్కూల్ బ్యాగులను భువనగిరి పట్టణంలోని 3 ప్రభుత్వ పాఠశాలలు బాగాయత్, బీచ్ మహల్లా మరియు గర్ల్స్ హై స్కూల్‌లో 8,9,10 తరగతి చదువుతున్న 270 మంది విద్యార్థులకు యువ టీం కన్వీనర్ సుదగాని రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కె.నారాయణరెడ్డి చేతులమీదుగా స్కూల్ బ్యాగులను పంపిణి చేశారు. యువ టీం కన్వీనర్ సుదగాని రాజు మాట్లాడుతూ 2009లో స్థాపించి యువ టీం ఆధ్వర్యంలో ఎన్నో సామాజి సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ నారాయణరెడ్డి, వార్డు కౌన్సిలర్ ఉదయగిరి విజయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు బాస్కర్, దామోదర్‌రెడ్డి, సత్యనారాయణ, యువ టీం సభ్యులు బెల్లంకొండ సురేష్, చల్ల కిషోర్, పొన్న వినోద్, పెండెం వీరేంద్ర ప్రసాద్, కరిపె సురేష్, పోత్నక్ సన్నీ, కుసుమ సాయితేజ, కరిపె నరేష్, పట్నం ప్రణయ్, దేశెట్టి సాయిచరణ్, నితీష్, మహేష్, శ్రీనివాస్, మణి తదితరులు పాల్గొన్నారు.

# పశు మిత్రలకు న్యాయం చేయాలి

**భువనగిరి టౌన్, జనవరి 04 (ప్రభాతవార్త) :** పశు మిత్రలకు కనీస వేతనం నిర్ణయించి ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పశుమిత్రల సమస్యలపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తున్న పశుమిత్రలకు వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశువైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న పశుమిత్ర పేరుతో జంతువులకు ఆరోగ్య పరమైన సేవలు ఎలాంటి పారితోషం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేయించుకుంటున్నదని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 2500 మంది పశుమిత్రలు గత 8 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నారని, ఇందులో ఎక్కువ మంది మహిళలే ఉన్నారని వీరికి ఐకెపి ద్వారా ట్రైనింగ్ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పారితోషికాలు నిర్ణయించకుండా పశువైద్య శాఖలో పశుమిత్రలుగా నియమించారని, వీరిని తమ ఊరుతో పాటు సబ్ సెంటర్ పరిధిలోని రైతులకు సంబంధించిన జంతువుల ఆరోగ్య సమస్యలను రాత్రనక పగలనక ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్లి ఆవులు, బర్రెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు, కుక్కలు, జంతువులకు వైద్యపరమైన కృత్రిమ గర్భధారణ, వాక్సిన్ టీకాలు వేయడం, నట్టల మందు వేయడం, శాస్త్ర చికిత్సలు, గాలికుంటు వ్యాధి, నీలి నలికా వ్యాధి, పొచ్చమ్మ వ్యాధి, దొబ్బ వ్యాధి తదితర సేవలు అందిస్తున్నారని వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పారితోషకం లేకుండా పశుమిత్రలతో వెట్టి చారికీ చేయించుకోవడం చాలా బాధాకరమన్నారు. వీరికి ప్రభుత్వమే బాధ్యత తీసుకొని వేతనం నిర్ణయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశుమిత్రలు వరలక్ష్మి, లలిత, కవిత, శిరిష, నమీషు, వసంత, శ్రీలత, సంధ్యరాణి, లక్ష్మి, అనిత, వసుధ తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**భువనగిరి టౌన్, జనవరి 04 (ప్రభాతవార్త) :** మండలంలోని చందుపట్ల గ్రామ సభ్యురాలు నోముల సత్యలక్ష్మి(48) ప్రమాదవశాత్తు బుధవారం మృతిచెందింది. ఈ మేరకు చందుపట్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో రూ.30 వేలను ఆర్థిక సహాయంగా చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు బల్లూరి మధుసూధన్ రెడ్డి, మహేందర్, సీఈఓ దంతూరి నర్సింహ్మా, రాములు, నాగరాజు పాల్గొన్నారు.

# అంధుల జ్ఞాన వెలుగు లూయిస్ బ్రెయిలీ

**భువనగిరి టౌన్, జనవరి 04 (ప్రభాతవార్త) :** లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్ మాట్లాడుతూ బ్రెయిలీ బాల్యంలో ప్రమాదవశాత్తు తన 4వ ఏట రెండు కళ్ళను పూర్తిగా కోల్పోయాడు. ఆయన నిరాశ చెందకుండా అసాధారణ ప్రతిభ సామార్థ్యాలు గల వ్యక్తిగా రాణించి, అప్పటికి అమలులో ఉన్న లైన్‌టైపు పద్ధతిలో చదువుకుని 17 సంవత్సరాల వయస్సులోనే అదే స్కూలులో ప్రొఫెసర్‌గా నియమించబడ్డాడు. పగలు విద్యార్థులకు బోధిస్తూ, రాత్రుల్లు అంధులు తేలికగా చదవగలిగే, రాయగలిగే లిపి తయారీకై కృషి చేశాడని లైన్‌టైపు పద్ధతికి బదులుగా 12 ఉబ్బెత్తు చుక్కలతో సంకేత లిపిని ఆయన తయారు చేశాడు. ఇంకా అందులకు సులువుగా అర్థమయ్యే విధంగా 12 చుక్కలను ఆరు చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో వాటిని పేర్చుతూ అక్షరాలను, పదాలను అంకెలను, సంఖీత చిహ్నలను రూపొందించాడు. దీని ఆధారంగానే ప్రస్తుతం అంధులు విద్యనభ్యసించడం జరుగుతుందని తెలియజేశారు. అంతటి మేధో సంపత్తి ఉప్ప బ్రెయిలీ అందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. అయితే ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం అందులకు 100 శాతం సర్టిఫికెట్ ఉంటేనే బస్‌పాస్‌గాని, రైలు పాస్‌గాని, సంక్షేమ పథకాలలో అవకాశంగాని కల్పిస్తున్నారన్నారు. దీనిని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కాటపల్లి రజిత, జిల్లా కోశాధికారి బొల్లెపల్లి స్వామి, మహిళా కన్వీనర్ కొత్త లలిత, జిల్లా నాయకులు ఇంజ పద్మ, జహంగీర్, కటకమోజు అంజనశ్రీ, గోపి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంఎస్‌పి ఆవిర్భావ దినోత్సవం

**ఆత్మకూర్(ఎం), జనవరి 04 (ప్రభాతవార్త) :**



పీడిత వర్గాలకు సామాజిక న్యాయం కోసం ఆవిర్భవించిన ఎంఎస్‌పి ఆవిర్భావ వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎంఎస్‌పి ఆవిర్భవించిందని జిల్లా కోఆర్డినేటర్ నల్ల చంద్రస్వామి అన్నారు. అందుల లిపికర్త లుయిస్ బ్రెయిలి జన్మదినాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ మందుల లింగస్వామి, నాయకులు గట్టు రాజు, కానుకుంట్ల మహేష్, కొంగరి విద్యాసాగర్, క్రాంతి, గణేష్, రాజేష్, బానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాల మహిపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**భూదాన్‌పోచంపల్లి రూరల్, జనవరి 04 (ప్రభాతవార్త) :** మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో భువనగిరి మార్కెట్ కమిటి డైరెక్టర్ ముత్యాల మహిపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి చేశారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చిల్లర జంగయ్య యాదవ్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు చిలివేరు బాలనర్సింహ, బందారపు లక్ష్మణ్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ దుర్గం శ్రీశైలం, మాజి ఉపసర్పంచ్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజి మార్కెట్ కమిటి డైరెక్టర్ నోముల మాధవరెడ్డి, నాయకులు రావుల శ్రీను, చింతకింది కిరణ్, కొండ శివ, వేముల సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే సామాజిక మార్పు

**బీబీనగర్, జనవరి 04 ప్రభాతవార్త :**

విద్యతోనే సమాజిక మార్పు సాధ్యమని ఎంపిపి ఎర్కల సుధాకర్ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలిమెట్టు మౌళిక బాష గణిత సామర్ద్యాల సాదన కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి ఎస్ఎల్ఎన్ పిఎల్ఎం మేళాను మండలంలోని నెమరుగొముల విఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి హాజరై మాట్లాడుతూ సమాజంలో ఉపాద్యాయుల పాత్ర కీలకమని విద్యార్థులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాద్యాయులపైనే ఉంటుందన్నారు. మనఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోపి పలు పాఠశాలల్లో పనులు పూర్తి కావొస్తునా న్నయన్నారు. విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్దుతూ వారిని ఉన్నత స్థాయిలో రాణించేందుకు చేపట్టే కార్యక్రమాలకు తనవంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగవర్దన్‌రెడ్డి, మండల నోడల్ అధికారి యాదగిరి, క్లస్టర్ ఇంచార్జ్‌లు రాజారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎలిజబెత్, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, పాఠశాలల ఉపాద్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి విద్యార్థులచే ఏర్పాటు చేసిన స్టాల్లను పరిశీలించారు. టిపిటిఎఫ్ క్యాలెండ్ ఆవిష్కరణ...టిపిటిఎఫ్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల పరిషత్ అద్యక్షులు ఎరుకల సుధాకర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ



కార్యక్రమంలో ఎంఈఓ నాగవర్దన్‌రెడ్డి, మండల నోడల్ అధికారి యాదగిరి, క్లస్టర్ ఇంచార్జ్‌లు రాజారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎలిజబెత్, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, టిపిటిఎఫ్ ప్రెసిసెండ్ రంగయ్య, ప్రధాన కార్యదర్శి వీరభద్రం, లింగయ్య, సుదర్మారెడ్డి, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై,బెల్టుల పంపిణి

**గుండాల, జనవరి 04 ప్రభాతవార్త :**

విద్యాబుద్దులు నేర్పుతున్న ఉపాద్యాయులే విద్యార్థులకు టై,బెల్టులు అందివ్వడానికి ముందుకు రావడం హర్షనీయం అని పాచిల్ల సర ్పంచ్ పందుల రేఖ అన్నారు. బుధవారం ఆమె మండల కేంద్రంలోని పాచిల్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు కర్నె వీరేశం విద్యార్థులకు టై,బెల్టుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద విద్యార్థులను అక్కున చేర్చుకుని ఆహ్లాదరకమైన వాతావరణంలో విద్యాబోధన చేయడంతోపాటు



పేద విద్యార్థులకు టై,బెల్టులు అందించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి దేవనబోయిన లింగయ్య, ఉపాధ్యాయులు ఉషాకిరన్, స్థానికులు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు

# సులభ పద్దతిలో విద్యాబోధన చేసేందుకు టిఎల్ఎం మేళ

**వలిగొండ, జనవరి 04 ప్రభాతవార్త :**



విద్యార్థులకు సులభమైన పద్దతిలో విద్యాబోధన చేసేందుకు టిఎల్ఎం ఎంతో ఉపయోగపడుతుందని ఎంపిపి నూతి రమేష్ రాజ్ అన్నారు. స్థానిక వెంకటేశ్వరా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం టిఎల్ఎం మేళాను ప్రారంభించి మాట్లాడుతూ ఉపాద్యాయులు శిక్షణ పొంది, అవగాహన కలిఉండడంలో అర్ధమయ్యేరితోలో విద్యను బోధించాలని కోరారు. అనంతరం ఉపాద్యాయులకు, విద్యార్థులకు పసల విజయానంద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత శ్రీనివాస్, జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, ఎంఈఓ శ్రీధర్, ఉపాద్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ

**ఆత్మకూర్(ఎం), జనవరి 04 ప్రభాతవార్త :**



టిఎస్‌యుటిఎఫ్ 2023 డైరీని బుధవారం ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నయికొడె నగేష్, ఎంపిటిసి యాస కవిత, యుటిఎఫ్ అధ్యక్ష,క్యాదర్శులు దర్శనం వెంకన్న, జూకంటి కరుణాకర్, సోమయ్య, అశోక్, సుజాత, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బోధన సామాగ్రి ద్వారా ఉత్తమ బోధన

**ఆత్మకూర్(ఎం), జనవరి 04 ప్రభాతవార్త :**




విద్యార్థులకు పాఠశాల స్థాయిలో బోధన సామాగ్రి ద్వారా విద్యను బోధిస్తే సులభంగా అర్థమవుతుందని సర్పంచ్ జన్నయికొడె నగేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మండలస్థాయి టిఎల్ఎం మేళా నిర్వహించారు. విద్యార్థులకు నిజజీవితంలో ప్రయోగాత్మకంగా బోధించడంతో చదువు పట్ల పూర్తి అవగాహన ఏర్పాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి యాస కవిత, విద్యాధికారి బి.శ్రీధర్, నోడల్ అధికారి డి.అరవింద రాయుడు, గ్రామ ఉపాద్యాయులు కె.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ సిహెచ్ యాదగిరి, ఉపసర్పంచ్ డి.నవ్య, ఎస్ఎంసి చైర్మన్ ఏ.భారతి, వివిద ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి ఊరేగింపు

**బీబీనగర్, జనవరి 04 ప్రభాతవార్త :**



మండలంలోని బట్టుగూడెం గ్రామంలో అయ్యప్పస్వామి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం అయ్యప్పస్వామిని గ్రామంలో ఊరేగింపు చేసే క్రమంలో ఈ సంవత్సరం స్వామివారి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రామచంద్రారెడ్డి, మోహన్, రామాలయ కమిటి చైర్మన్ పల్ల రాంరెడ్డి, వైస్ చైర్మన్ నివాస్‌రెడ్డి, శ్రీరాం నర్సింహ, గంగదేవి నర్సింహ, స్వాములు సాయి, దిలీప్, శివ, లింగస్వామి, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# డిఎస్సి 2008 క్వాలిఫైడ్ ఉపాద్యాయులకు పోస్టింగ్ ఇవ్వాలి

**గుండాల, జనవరి 04 ప్రభాతవార్త :**

డిఎస్సి 2008లో ఎంపికైన అభ్యర్థులకు తక్షణమే పోస్టింగ్ ఇవ్వాలని నిరుద్యోగ యువకులు యాదగిరి లక్ష్మినర్సింహస్వామి మొక్కులు వేడ్కోలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిల్లా నుండి ఎంపికైన బిఈడి అభ్యర్థులు ఎం.సుధాకర్, ఎం.సత్యానంద్‌గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు రాష్ట్రప్రభుత్వం డిఎస్సి ఎంపికైన అభ్యర్థులకు తక్షణమే పోసి ్టంగ్ ఇవ్వాలని న్యాయస్థానం తీర్పు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్సి క్వాలిఫై ఎంపికైన అభ్యర్థులు ఐ.రామచందన్, వి.రామలింగచారి, హరికృష్ణ, కృష్ణకుమార్, ఉమామహేశ్వర్‌రెడ్డి, సంగమేశ్వర్, ప్రకాష్, రమేష్, మురళిమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకకాలంలో రుణమాఫి చేయాలి

**ఆత్మకూర్(ఎం), జనవరి 04 ప్రభాతవార్త :**



రైతులకు ఏకకాలంలో రుణమాఫి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కూరెళ్లలో సిపిఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రుణమాఫి హామి ఇచ్చి ఏండ్లు గడుస్తున్నా ప్రభుత్వం స్పందించడంలేదన్నారు. ఈ సమావేశంలో గ్రామ సిపిఎం కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, పొన్నం రాజమల్లు, జక్కుల చంద్రయ్య, బండ బీరయ్య, సత్తయ్య, బిక్షం, అంజయ్య, శివయ్య ఉన్నారు.

# సన్మాన సభను విజయవంతం చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ఆధునిక భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన ప్రత్యేక కార్యక్రమాన్ని శ్రీ సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలోని 17 మండలాల నుండి ప్రతి మండలానికి ఇద్దరికీ చొప్పున ఉత్తమ సేవలు కనపర్చిన మహిళా మణులకు సన్మాన సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఇట్టి సభను విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ యూఎస్ జిల్లా నాయకులు కచ్చి గళ్ళ మల్లేశం, తుర్కపల్లి మండలశాఖ అధ్యక్షుడు బండి మధుకర్, ప్రధాన కార్యదర్శి పరుశరాములు బుధవారం తెలిపారు. కార్యక్రమానికి అత్యధిక స్థాయిలో ఉపాధ్యాయ మిత్రులు హాజరుకావాలని కోరారు.

# ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరిన స్వాములు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాములు బుధవారం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో గురు స్వామి పత్తిపాటి రామారావు ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనార్థం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పత్తిపాటి ఆనంద్, కళాశికం అమరేందర్, పాముల జంగయ్య, మడిగే వెంకటస్వామి, ప్రత్తిపాటి సునీల్, పుట్ట అంజనేయులు, మధుకర్‌రెడ్డి, భరత్ గౌడ్, బొల్లారం రవి, యాదగిరి, కొండాపురం నాగేష్, ఉదయ్, ధర్మేందర్ తదితర స్వాములు పాల్గొన్నారు.

# ఘనంగా మండల స్థాయి టీ ఎల్ఎం మేళా

తుర్కపల్లి ప్రభాతవార్త: విద్యార్థులలో గుణాత్మక విద్యను పెంపొందించేందుకు బోధనోపకరణ మేలు ఎంతగానో దోహదపడతాయని ఎంపీపీ భుక్యా సుశీల రవీందర్ నాయక్, ఎంఈఓ జైకృష్ణలు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి టీఎల్ఎం మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి కృత్యాధార బోధన ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మండల పరిధిలోని 44 ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల నుండి తెలుగు, ఆంగ్లము, గణితము, పరిసరాల విజ్ఞానము విషయాల్లో దాదాపు 1200 కృత్యాలను తయారు చేసినట్లు జీహెచ్ఎం సిహెచ్.సైదిరెడ్డి తెలిపారు. ఎంపీపీ, సర్పంచ్‌లను సన్మానించారు. ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలను అందజేశారు. మండల స్థాయి టీఎల్ఎం మేళా కార్యక్రమంలో సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, ఎంపీటీసీలు బోరెడ్డి వనజహనుమంతరెడ్డి, గిద్దె కరుణాకర్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రాథమికోన్నత



పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మదన్ మోహన్, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది, పాఠశాల యజమాన్య కమిటీ చైర్మన్‌లు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

తిరుమలగిరి జనవరి 4 ప్రభాతవార్త: తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని ఎమ్మెల్యే నివాసంలో, తిరుమలగిరి మున్సిపాల్టీలోని మాలీపురం 5వ వార్డు కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడ్డి, కుదురుపాక శ్రీలతరాములు, సురేందర్, కుమార్, రాము, టిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.



# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మాడ్గులపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:



మండలంలోని కుక్కడం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు నూకపంగ సోమయ్య తండ్రి నూకపంగ వెంకయ్య ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మిరా ్యలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు బుధవారం కుక్కడంలో మృతుని కుమారులు నూకపంగ సోమయ్య, లింగయ్య, రామస్వామి, శ్రీనివాస్‌లతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ మోసిన్ ఆలీ, మాడ్గులపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, సర్పంచ్ అలుగుబెల్లి గోవింద్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గుదే సత్యనారాయణశర్మ, మాజీ ఎంపిటిసి పుట్ట పద్మకృష్ణ, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు, మస్తాన్, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

# కడవరకు కమ్యూనిస్టుగా జీవితాన్ని గడిపిన నారాయణ

చిట్యాల రూరల్, జనవరి 04 ప్రభాతవార్త: కడవరకు కమ్యూనిస్టుగా తన జీవితాన్ని గడిపిన బూరుగు నారాయణ పేదల పక్షపాతి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. మండలంలోని వట్టిమర్తి గ్రామంలో బుధవారం నిర్వహించిన బూరుగు నారాయణ సంతాప సభకు ఆయన హాజరై నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతు సహకార సంఘం అధ్యక్షులుగా, కల్లుగీత కార్మిక సంఘం నాయకులుగా, సిపిఎం సభ్యులుగా నారాయణ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. బూరుగు శ్రీను అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మాజీ జడ్పీటీసి పామనుగుల్ల అచ్చాలు, పార్టీ నాయకులు రాచమళ్ల రామచంద్రం, రాచకొండ శ్యాం, సుందర్, నారబోయిన శ్రీనివాసులు, ఐతరాజు నర్సింహ, రుద్రారపు పెద్దులు, చింతపల్లి కృష్ణయ్య, బూరుగు అజయ్‌కుమార్, విజయ్‌కుమార్,



పాండు, రమేష్, దండెంపల్లి సరోజ, బూరుగు కృష్ణవేణి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో జాతీయ రహదారిపై హైమాక్స్ లైట్లు, సర్వీస్‌రోడ్ ఏర్పాటు చేయాలి

మాడ్గులపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:



వేములపల్లి మండల కేంద్రంలోని అద్దంకి-నారె ్కట్‌పల్లి జాతీయ రహదారిపై విదు ్యత్‌స్తంభాలు హైమాక్స్ లైట్లతో పాటు సర్వీస్‌రోడ్డు లేకపోవడం వల్ల రాత్రి సమయంలో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎంపిపి పుట్టల సునీతకృపయ్య అన్నారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నుండి శెట్టిపాలెం బస్టాండ్ వరకు అమిరెడ్డి రాంరెడ్డి ఇంటి నుండి ఎన్ఎస్‌పి క్యాంపు దుర్గానగర్ కాలనీ వరకు విద్యుత్ స్తంభాలు, హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేసి సర్వీస్‌రోడ్డు వేసి ప్రమాదాలను అరికట్టాలని మాడ్గులపల్లి టోల్‌ప్లాజా మేనేజర్ ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాతంగి చంటి, దైదగిరి, పుట్టల జానయ్య పాల్గొన్నారు.

# అయ్యప్ప పడిపూజ ప్రసాదం అందజేత

చిట్యాల రూరల్, జనవరి 04 ప్రభాతవార్త



మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి 17వ మహా మండలి పడిపూజ కార్యక్రమంలో భాగంగా కలశాభిషేకం నిర్వహించారు. ఈ కలశాలను సమకూర్చిన చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్ శేపూరి రవీందర్‌ను బుధవారం గ్రామ అయ్యప్ప మాలధారుల బృందం శాలువాతో సన్మానించి స్వామి వారి మహా పడిపూజ ప్రసాదాన్ని అందజేశారు. సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వర్ధిల్లాలని, రాజకీయాల్లో ఉన్నత పదవుల్లో నిలుస్తూ ప్రజా సేవ చేయాలని అందుకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు సదా ఉంటాయని ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రూపని రామచంద్రం, వల్లపు బుద్ధుడు, అనంతుల సైదులు, పాకాల అశోక్, కొండా మహేష్, వావిల్ల మహేష్, పాకాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కొండ్రపోల్ పాఠశాలలో షీ టీం అవగాహన సదస్సు

దామరచర్ల జనవరి 4 ప్రభాతవార్త: మండలంలోని కొండ్రపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎస్ఐ రమణారెడ్డి, మారయ ్యలు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమ త్తంగా ఉండాలని, సెల్‌ఫోన్లలో గేమ్స్, ఛాటింగ్స్ అంటూ మితిమీరి ఉపయోగించడం వలన ఆర్థిక నష్టాలతో పాటు ప్రమాదాలలోపడే అవకాశం ఉందని అన్నారు. సెల్‌ఫోన్లలోని అసభ్యకరమైన వెబ్‌సైట్ల జోలికి వెళ్లకూడదన్నారు. అమ్మాయిల పట్ల దురుసుగా ప్రవర్తించడం, ఈవ్ టీజింగ్ చేయడం వంటివి నేరాలుగా పరిగణించబడతా యని కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. ఆడపిల్లలు ఇతరుల మాయ మాటలకు మోసపోవద్దని, కళ్ల ముందు ఏ దైనా అనా ్యయం జరిగినపుడు 100



నెంబర్‌కు కాల్ చేయాలని, లేదా 9963393970 వాట్సప్ కానీ, కాల్ గానీ చేయవచ ్చని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. ప్రధానోపాధ్యాయులు భీమ్లానాయక్, ఉపాధా ్యయులు సైదులు, నాగరాజు, అంజయ ్య, పద్మశ్రీ, మాధవి, సావిత్రి, రేష్మ పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో జాతీయ రహదారిలో పిచ్చి మొక్కల తొలగింపు



నేరేడుచర్లటౌన్ జనవరి 4 ప్రభాతవార్త: నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని మిర్యాలగూడ- కోదాడ జాతీయ రహదారిలో బుధవారం మున్సిపల్ కమీషనర్‌నీలగొండ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పిచ్చిమొక్కలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. జాతీయ రహదారిలోము రుగు కాలువల వెంట పిచ్చిమొక్కలు, చెత్త చెదారం ఉండటంతో ప్రజలు, ప్రయాణీకుల ఇబ్బందులను గమనించి నేడు ప్రత్యే ్యకంగా వీటి తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టినట్లు కమీషనర్ పేర్కొన్నారు. నేరేడుచర్ల పట్టణాన్ని పరిశు భ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## శత జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలి : జిల్లా కార్యదర్శి మట్టయ్య

మిర్యాలగూడ రూరల్, జనవరి 4 (ప్రభాతవార్త)




వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మిర్యాలగూడ మాజీ ఎంపి భీమిరెడ్డి నర్సింహారెడ్డి శత జయంతి వేడుకల పోస్టర్‌ను బుధవారం మిర్యాలగూడలో ఆవిష్కరించారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 9న నిర్వహించతలపెట్టిన వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని ఎంసిపిఐయు నల్లగొండ జిల్లా కార్యదర్శి వసుకుల మట్టయ్య కోరారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి రాజకీయ, సామాజిక అంశాలపై బిఎన్ ప్రభావం అనే అంశంపై జరిగే సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు వసుకుల సైదమ్మ, మోహన్‌నాయక్, కాశీ, జ్యోతి, కార్తీక్, సందీప్, గురవయ్య, లింగమ్మ, శ్రీను, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని అర్డీఓకు వినతి




మిర్యాలగూడ అర్బన్, జనవరి 4 (ప్రభాతవార్త)

దామరచర్ల మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మిర్యాలగూడ అర్డీఓ చెన్నకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలను ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రిన్సిపల్ అసభ్య పదజాలంతో దూషిస్తూ మత ప్రచారం చేస్తున్నట్లు ఆరోపించారు. ఈ విషయమై గతంలో పలుమార్లు ప్రిన్సిపల్‌పై ఆరోపణలు వచ్చినా విద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, గిరిజన విద్యార్థినులను అసభ్య పదజాలంతో దూషిస్తున్న ప్రిన్సిపల్‌పై తక్షణమే విద్యాధికారులు విచారణ చేసి సస్పెండ్ చేయాలన్నారు. లేని పక్షంలో విద్యాధికారుల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జగన్‌నాయక్, టౌన్ అధ్యక్షులు వాదూద్, వీరన్న, సుమన్, తరుణ్, ఉపేందర్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

త్రిపురారం, జనవరి 4 (ప్రభాతవార్త)

మండలంలోని 4 వ్యవసాయ క్లస్టర్లలోని అర్హులైన రైతులందరు ఈనెల 7లోగా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి గుర్రం సరిత అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం పంటల నమోదు కార్యక్రమాన్ని సంబంధిత ఏఈఓలు ఆయా క్లస్టర్లలోని చేపడుతున్నారని, వారి వద్దనే డిసెంబర్ 20లోగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులతో పాటు ఐదెకరాల పైబడిన రైతులు ఆకౌంట్ నెంబర్లు మార్పుకు అవకాశం ఉందన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి కిసాన్ సంవిధాన్ పథకంలో 13 విడత లబ్దిపొందే రైతులు తప్పని సరిగా ఈకెవిసి చేసుకోవాలన్నారు.ఆమె ఏఈఓలు నాగరాజు, క్రాంతి, స్వాతి, సమీర్‌లున్నారు.

## ఫ్లెక్సీలు ధ్వంసం చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు




దామరచర్ల జనవరి 4 (ప్రభాతవార్త)

దామరచర్ల మండలపరిధిలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ బుధవారం యూత్ కాంగ్రెస్ నాయకులు వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ ధనావత్ సిద్దునాయక్ మాట్లాడుతూ మండలంలోని అనేక సమస్యలపై పోరాడుతూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతూ రాజకీయంగా ఎదుగుతున్న తమ ఎదుగుదల గిట్టని కొందరు ఫ్లెక్సీలను చించి వేయడం పిరికిపందల చర్య అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడి టాలెంట్ నిరూపించుకోవాలని, ఇటువంటి చౌకబారు పనులకు పాల్పడితే సహించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోయూత్ కాంగ్రెస్ నాయకులు గడ్డం నాగరాజు, నెహ్రు, నాగేందర్, రాంబాబు, మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిగా సీతామహాలక్ష్మి


నేరేడుచర్లరూరల్ జనవరి 4 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో ఉన్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా వై.సీతామహాలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన డా.హరికిషన్ రంగారెడ్డి జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నియామకాలలో ఆమె వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ప్రజలు ఆరోగ్యకేంద్రం సేవలు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

## చరిత్రపై అవగాహన పెంచుకోవాలి: జిల్లా కార్యదర్శి వెంకయ్యముదిరాజ్

మిర్యాలగూడ క్రైం, జనవరి 4 (ప్రభాతవార్త)



చరిత్రపై అవగాహన పెంచుకోవాలని సాంఘీకశాస్త్ర ఫోరం నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శి నల్లమేకల వెంకయ్యముదిరాజ్ అన్నారు. సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల్లో భాగంగా ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మిర్యాలగూడ డివిజన్‌స్థాయి వ్యాసరచన పోటీలో ప్రతిభకాటిన విద్యార్థులకు బుధవారం బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోటీలకు మిర్యాలగూడ, దేవరకొండ, నల్లగొండలలో 500మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని, వీరిలో 130మంది జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈనెల 7న జిల్లా కేంద్రంలో బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, బక్కయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, రవి, నర్సింహ, కృష్ణవేణి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నేరేడుచర్లటౌన్ జనవరి 4 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలో రహదారి విస్తరణలో విద్యుదీకరణలో భాగంగా స్తంభాలు మార్చుటకుగాను ఈనెల5న రామాపురం రోడ్, మున్సిపల్ కార్యాలయం రోడ్లలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకువిద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మన ఊరు, మన బడి పనులు పరిశీలించిన జిల్లా పంచాయితీ అధికారి

తిరుమలగిరి జనవరి 4 (ప్రభాతవార్త)



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామపంచాయితీపరిధిలో జరుగుతున్న మన ఊరు, మన బడి పనులను, పల్లె ప్రకృతి వనాన్ని జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య బుధవారం పరిశీలించారు. గ్రామపంచాయితీ రికార్డులను, సెగ్రిగేషన్ షెడ్, వైకుంఠదామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ నెమురుగొముల శాతవాహనరావు, ఎంఈఓ ఐ.శాంతయ్య, ఎంపీఓ మారయ్య,పంచాయితీ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలంటూ ఫిర్యాదు



దామరచర్ల జనవరి 4 (ప్రభాతవార్త)

మండలంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలంటూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు ఎంఈవో బాలాజీనాయక్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ప్రిన్సిపాల్ విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, పాఠశాలలో మత ప్రచారాలు చేస్తున్నారని, గతంలోనే అనేకసార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు పోయినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కొర్రా సైదానాయక్ ఆరోపించారు. అయినప్పటికీ ప్రిన్సిపాల్ ఆగడాలు ఎక్కువయ్యాయని అతనిపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు జగన్‌నాయక్, వాదూద్, వీరన్న, సుమన్, తరుణ్, ఉపేందర్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6న కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండలం దత్తాయి పల్లి, గంధమల్ల, వీరారెడ్డిపల్లి, గోపాలపురం, వాసాలమర్రి, తిరుమలపురం, గ్రామాల్లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ బ్రహ్మయ బుధవారం తెలిపారు. ఈనెల 6న తుర్కపల్లి, ములకలపల్లి, పల్లెపహాడ్, చిన్న లక్ష్మాపూర్ గ్రామాల్లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఉంటుందని తెలిపారు. గ్రామస్తులు, లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు ఇట్టి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

## తెలంగాణ 5వ సీనియర్ నెట్‌బాల్ క్రీడలకు ఎంపికైన డివైన్‌మెర్సీ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు

పెద్దవూర, జనవరి 4 ప్రభాతవార్త:

మండల పరిధిలోని డివైన్‌మెర్సీ పాఠశాల విద్యార్థులు గతనెల 30న నాగార్జునసాగర్ సెయింట్‌జోసఫ్ పాఠశాలలో జరిగిన సీనియర్ నెట్‌బాల్ సెలక్షన్‌లో ఉత్తమ ప్రతిభకనబర్చి రాష్ట్రస్థాయి నెట్‌బాల్ క్రీడలకు ముగ్గురు విద్యార్థిని, విద్యార్థులు ఎంపికైన్నట్లు పాఠశాల కరస్పాండెంట్ పాధర్ హెర్మన్‌రాజ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బాలుర విభాగంలో ఆర్.ఈశ్వర్, బాలికల విభాగంలో జె.మదు, బి.సాయిప్రియలు ఎంపికైయ్యారని చెప్పారు. వీరు ఈనెల 6,7,8వ తేదీలలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో నల్లగొండ జిల్లా జట్టు నుండి పాల్గొననున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర 5వ సీనియర్ నెట్‌బాల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ హెర్మన్‌రాజ్, పాఠశాల పిఈటి మంగ్యానాయక్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఉత్తమ ప్రతిభ



కనబర్చిన విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా దుస్తులను ఫాదర్ హెర్మన్‌రాజ్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూర్, జనవరి 4 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దాలని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, పిఆర్‌టియు మండళశాఖ అధ్యక్ష,కార్యదర్శులు నిమ్మనగోటి వెంకటరమణ, గుండగోని వీరుగౌడ్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిన్ని శ్రీనివాస్, అలువాల రాధా కిషన్, సంగెం వెంకట్ మోహన్, అనంతుల వెంకటేశ్వర్లు, జూలకంటి జ్యోతి, కొత్త అమృతయ్య, జిల్లా బాధ్యతలు నూనేమంతల వెంకటేశం, గుండ్ల కోటయ్య,



దాసోజు అశోక్, బోయినపల్లి రమణారావు, మండల బాధ్యులు సట్టు గోపి, కొండ శంకర్, శ్యామల రవికుమార్, పిల్లి సాయిలు పాల్గొన్నారు.

## ఆదర్శకాలనీగా ఇందిరమ్మ కాలనీ

కట్టంగూర్, జనవరి 4 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ఇందిరమ్మకాలనినీ ఆదర్శకాలనీగా తీరి చ్చదిద్దుతానని కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. బుధవారం ఇందిరమ్మకాలనీలో జరుగుతున్న డ్రైనేజి, సిసి రోడ్ల పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా జడ్పీటిసి బలరామ్ మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంలో మండలంలోని ప్రతి పల్లెలో డ్రైనేజి, సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంతటి శ్రీనివాస్, ఎంపిటిసి మల్లేబోయిన శ్రీలత కృష్ణ, మాజీ సర్పంచి మల్లెబోయిన శ్రీనివాసు,మల్లేబోయిన గోపి,పులిగిల్ల వెంకన్న, బొల్లెద్దు యాదయ్య,గాదెపాక కన్నయ్య, మాగి సైదులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఎల్‌ఓసిని అందజేసిన ఎమ్మెల్యే

కట్టంగూర్, జనవరి 4 ప్రభాతవార్త



మండలంలోని దుగినవెల్లి గ్రామానికి చెందిన ఊట్కూరి సుధాకర్‌కు కిడ్నీ ఫెయిల్ కావడంతో చికిత్సనిమిత్తం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చొరవతీసుకుని రూ.2.5లక్షల విలువైన ఎల్‌ఓసిని మంజూరు చేయించి బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే సిఎం కెసిఆర్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, సర్పంచి వనం సైదమ్మదుర్గయ్య, చిత్రం శంకర్ పాల్గొన్నారు.

## పెద్ది సతీష్‌కు కల్లుగీత కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం

కట్టంగూర్, జనవరి 4 ప్రభాతవార్త



కట్టంగూర్ మండలం (బొల్లేపల్లి గ్రామపంచాయతీ) పెరిం దేవమ్మగూడెం గ్రామానికి చెందిన పెద్ది సతీష్ కల్లు గీత కార్మికుడు ఇటీవల తాటి చెట్టు పైనుండి పడి గాయపడగా వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా 15 వేల రూపాయలు చెక్కు టాడి కార్పొరేషన్ నుండి మంజూరు కాగా కల్లుగీతకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు, జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్,కట్టంగూరు మండల కార్యదర్శి దండంపెల్లి శ్రీను, కట్టంగూర్ మండల గౌరవ అధ్యక్షులు తండు నరసింహ, నకిరేకల్ మండల అధ్యక్షుడు గుడుగుంట్ల బుచ్చిరాములు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. విషయం తెలియగానే వెంటనే సహకరించిన టాడి కార్పొరేషన్ చైర్మన్ బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఐఏఎస్ బర్రా వెంకటేశంకు ప్రత్యేక కృతజ్ఞతలుత తెలిపారు.

## ధాన్యం వివరాలు సమగ్రంగా ఉండాలి

డిండి, జనవరి 4 ప్రభాతవార్త



రైస్‌మిల్లులో వడ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహశీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. బుధవారం నాడు ఆయన దిండి చెరుకుపల్లిలో ఉన్న వెంకటేశ్వర రైస్ మిల్లు ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ ఆయా మిల్లులు వానాకాలం పంట ధాన్యం సేకరణ లో ఎంత పరిమాణం లో దిగుమతి చేసుకున్నాయి అన్న మాట విషయాన్నీ క్షేత్ర స్థాయిలో పరిశీలించానన్నారు. కొన్ని మిల్లు ల్లో రేషన్ బియ్యం కొంటున్నారు అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్న దరిమిలా, తనిఖీలు ముమ్మరం చేసి నట్టు వివరించారు.

## 7న మండల సర్వసభ్య సమావేశం

త్రిపురారం,జనవరి 4 ప్రభాతవార్త

త్రిపురారం మండల సర వ్వసభ్య సమావేశం ఈనెల 7న ఉదయం 11గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర వ్వహించనున్నట్లు ఎంపిడిఓ అలివేలుమంగమ్మ తెలిపారు. బుధవారం అమె మాట్లాడుతూ సమావేశానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలన్నారు. అమె వెంట దూపాటి బిక్షంరాజు, కలకొండ శివలున్నారు.

## వననర్సరీ పనులను వేగవంతం చేయాలి

త్రిపురారం, జనవరి 4 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాలో ల్ల వననర్సరీ పనులను వేగవంతం చేయాలని ఎంపిడిఓ అలివేలుమంగమ్మ అన్నారు. బుధవారం అమె స్థానికంగా మాట్లాడుతూ తెలంగాణకు హరితహారంలో భాగంగా ఎవెన్యూ, బండ్‌ప్లాంటేషన్, ప్రభుత్వ కార్యాలయాలు, స్థలాలు, ఇంటింటికి మొక క్కలనందించేందుకు 32 గ్రామపంచాయతీల్లో ప్రతి గ్రామపంచాయతీకి పదివేల మొక్కల చొప్పున అందించేందుకు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పంచాయతీ కార్యదరు ర్శలు క్షేత్రసహాయకులు ఉపాధి హామీ సిబ్బంది క్షేత్రసా ్థయిలో నాణ్యమైన మటి ్టతో సంచులను నింపేలా చూడాలన్నారు. అదే విధంగా జాబ్‌కారు ్డ కలిగి ఉపాధి హామీ పనులు కావాల్సి న కూలీలు విధిగా అధార్ అనుసంధానం చేయించుకోవాలన్నారు. అమె వెంట ఎపిఓ సూరానాయక్‌లున్నారు.

## గ్రంథాలయాలు సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్, జనవరి 4 ప్రభాతవార్త

ప్రభుత్వం భారీగా ఉద్యోగ నోటిఫికేషన్లు వేసిన సందర్భంగా నిరుద్యోగులు గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక గ్రంథ పాలకురాలు తారకేశ్వరి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. నిరుద్యోగులకు కావలసిన అనేక రకాల స్టడీ మెటీరియల్ తమ గ్రంథాలయంలో లభిస్తాయని, దీంతోపాటు రోజు ప్రధాన దినపత్రికలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం ప్రత్యేక సభ్యత్వమేళా నడుస్తుందని ఆసక్తి కలవారు ?100 చెల్లించి సభ్యత్వాన్ని పొందవచ్చునని చెప్పారు. సభ్యత్వం ద్వారా గ్రంథాలయంలోని పుస్తకాలను ఇంటికి వెళ్లి చదివి తెచ్చి ఇచ్చే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. సభ్యత్వ తీసుకున్నవారికి కావలసిన పుస్తకాలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉందని చెప్పారు.

## కట్టంగూర్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా : జడ్పీటిసి

కట్టంగూర్, జనవరి 4 ప్రభాతవార్త

నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో కట్టంగూర్ మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని అంబటివాగులో ఎమ్మెల్యే చిరుమర్తి సహకారంతో మంజూరైన సిసి రోడ్డు పనులను జడ్పీటిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి అంతటి శ్రీను, హైస్కూల్ చైర్మన్ పెద్ది జయమ్మప్రవీణ్, దుగినవెల్లి ఎంపిటిసి మల్లెబోయిన శ్రీలతకృష్ణ, మాజీ సర్పంచి మల్లెబోయిన శ్రీనివాసు,మల్లేబోయిన గోపి,పులిగిల్ల వెంకన్న, బొల్లెద్దు యాదయ్య,గాదెపాక కన్నయ్య, మాగి సైదులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇరుముడి కార్యక్రమం

డిండి, జనవరి 4 ప్రభాతవార్త



డిండి మండల కేంద్రంలొ గల హరి హర క్షేత్ర అయ్యప్పస్వామి దేవాలయం వద్ద ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శ్రీపతిరావ్, ఎ.టీ.కృష్ణ. ఎలకుర్తి మల్లెష్. తిరుపతయ్య. వెంకటయ్య. శ్రీనివాస చారి. రమేష్. మధు. హుస్సేన్. 30 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడిని ధరించారు.

# తెలంగాణ ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ ఒక వరంలాంటిది



**మద్దిరాల, జనవరి 04, ప్రభాతవార్త:**

తెలంగాణ కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ ఒక వరం లాంటిదని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాశీల్దార్ కార్యాలయంలో 78 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బారత దేశంలోనే కళ్యాణలక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని అన్నారు. అనంతరం మండల పరిధిలోని కుక్కడం గ్రామానికి చెందిన పులి గుజ్జ నాగేష్ టాక్టర్ ఫల్టీ ప్రమాదంలో మరిచిపోతే ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. మండల పరిధిలోని చందుపట్ల గ్రామానికి చెందిన పాలడుగుల శివాజీ ఇటీవల కాలంలో మృతి చెందగా అతని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జా దీపిక యుగేందర్‌రావు, జిల్లా రైతు బందు అధ్యక్షులు ఎస్‌ఏ రజాక్, ఎంపీపీ గుడ్ల ఉపేందర్ వెంకన్న, జడ్పిటీసీ కన్నా సురంభ వీరన్న గౌడ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీరాంరెడ్డి, గ్రామ సర్పంచ్ ఎస్‌ఏ ఇంతిరాజ్, ఖాతున్, రజాక్, ఎంపీటీసీ వార్త అనిత, కృష్ణమూర్తి వడ్డాణం, మధుసుదన్‌రావు, వల్ల పూరమేష్ యాదవ్, అనిల్ యాదవ్, గోల్కొండ మల్లేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6న మంత్రి కెటిఆర్ హుజూర్‌నగర్ రాక

**- సభ ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే**



**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 4 ప్రభాతవార్త**

ఈ నెల 6న హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలో జరుగు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ హుజూర్‌నగర్ రానున్నారు. మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ఇఎస్ఐ డిస్పెన్సరీ ఆస్పత్రి, బస్తీదవాఖానా, ఎస్‌టిఓ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభించడంతోపాటు పలు అబివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి,కోదాడ డిఎస్‌పి వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి సభ ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ.3,500కోట్లతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగాపని చేస్తున్నామన్నారు. మంత్రి కెటిఆర్ పర్యటన విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, జడ్‌పిటి సి కొప్పుల సైదిరెడ్డి, పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథరెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీఅధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, కడియం వెంకటరెడ్డి, దొంతగాని శ్రీనివాస్, సిఐ రామలింగారెడ్డి, ఎస్ఐ కట్ట వెంకటరెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

# అర్వపల్లిలో బస్టాండ్ నిర్మించరూ..




. నిలువ నీడ లేక ప్రయాణికుల అవస్థలు

. టాయిలెట్స్ నిర్మించాలని వినతి

. నాలుగు రోడ్ల కూడలి రోడ్డుపైన ప్రజల అవస్థలు

. నిత్యం రద్దీగా జంక్షన్



**అర్వపల్లి, జనవరి 04, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన అర్వపల్లిలో నాలుగు వైపుల రోడ్ల కూడలి, నిత్యం ప్రయాణికులు ప్రజలతో రద్దీగా ఉండే ప్రదేశం, చుట్టుపక్క గ్రామాల నుండి నిత్యం వస్తుంటారు. నిలువ నీడ లేక బస్టాండ్ టాయిలెట్‌లు లేకపోవడంతో ప్రయాణికులు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రెండు జాతీయ రహదారులు వెళ్లే కూడలి సూర్యాపేట జనగాం, నకిరేకల్, తానంచర్ల 365 బి జాతీయ రహదారులు వేలాది కోట్లు వెచ్చించి నిర్మించారు. కానీ బస్టాండ్లు గాని టాయిలెట్లు గాని నిర్మించకపోవడం దారుణం. ప్రతి మంగళవారం అర్వపల్లిలో సంత జరుగుతుంది. కూర కూరగాయల కోసం మార్కెట్‌కు చాలా మంది మహిళలు వస్తుంటారు. మహిళలకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో నానా ఇబ్బందులకు గురవుతున్నారు. అర్వపల్లిలోని నాలుగు రోడ్ల కూడలి చౌరస్తాలో ప్రయాణికులు వేచి ఉండడానికి రోడ్లపైనే నిల్చోవడం జరుగుతుంది. ఎండలో ఎండుతూ వానలో తడుస్తూ బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఉంటుంది. టాయిలెట్ల కోసం చాలా దూరం వెళ్లాల్సి వస్తుంది. నిత్యం రద్దీగా ఉండే ఇక్కడి నుండి సుదూర ప్రాంతాలకు బస్సులు రాకపోకలు ఉంటాయి. హైదరాబాద్, హనుమకొండ, జనగాం, సూర్యాపేట, తుంగతుర్తి మీదుగా మహబూబాద్, జాజిరెడ్డిగూడెం మీదుగా నకిరేకల్, హైదరాబాద్‌కు బస్సులు నడుస్తుంటాయి. పెద్ద చౌరస్తాగా పేరుంది. ఎక్కడ నిలువ నీడ లేకపోవడంతో బస్టాండ్ నిర్మించకపోవడం విడ్డూరంగా ఉంది. నాలుగువైపులా రహదారులు వెడల్పు చేశారే కానీ బస్టాప్‌లు నిర్మించకపోవడం శోచనీయం. సంత సందర్భంగా వచ్చే ప్రజలు రోడ్డు మీదుగా వెళ్లే వాహనాలు సాయంకాలం వేళలో పాఠశాల విదార్థులతో నిత్యం ట్రాపిక్ జామ్‌లు అవుతుంటాయి. ట్రాపిక్ జామ్‌లే కాకుండా ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. బస్టాండ్ లేక మరుగుదొడ్లు లేక ప్రజలు ప్రయాణికులు నానఅవస్థలకు గురవుతున్నారు. బస్టాండ్, మరుగుదొడ్లు నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు. కావున వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బస్టాండ్, మరుగుదొడ్లు నిర్మించి వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# ముగిసిన కానిస్టేబుల్, ఎస్ఐ దేహదారుఢ్య పరీక్షలు

**తిప్పర్తి,4జనవరి,ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియం నందు డిసెంబర్ 8నుండి జనవరి 4వరకు పోలీస్ కానిస్టేబల్,ఎస్ఐ ఉద్యోగాలకు సంబందించి దేహదారుఢ్య పరీక్షలు జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి సూచనల మేరకు ప్రత్యేక అధికారి చీఫ్ సూపరిండెంట్ పి. శబరీష్, నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పీ కెఆర్‌కె. ప్రసాద్‌రావు పర్యవేక్షణలో జరిగాయి.ఇందులో మొత్తం 26433 మంది అభ్యర్థులకు గాను 23524మంది అభ్యర్థులు హాజరుకాగా అందులో 12124 మంది దేహదారుఢ్య పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. కాగా 19260మంది పురుష అభ్యర్థులు పోటీల్లో హాజరుకాగా 9235 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 4264 మహిళా అభ్యర్థులు హాజరుకాగా 2889మంది అర్హత సాధించారు. ఈ దేహదారుఢ్యపరీక్షల నిర్వహణలో ఎస్‌బి డిఎస్పీ మొగిలయ్య, నల్లగొండ, మిర్యలగూడ డిఎస్పీలు నరసింహారెడ్డి , వెంకటేశ్వర్‌రావు,డిసిఆర్‌బి డిఎస్పీ రమేష్,ఏఆర్ డిఎస్పీ సురేష్, సూర్యాపేట డిఎస్పీ రవి, ఏవో మంజు బార్గవి, తదితర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా మంత్రిచే నేడు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**చిట్యాల,4జనవరి,ప్రభాతవార్త :**

విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చచేతులమీదుగా నేడు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి తెలిపారు.ఎమ్మెల్యే చిరుమర్తి సహకారంతో వివిద అభివృద్ధి పనులక 3కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. శంకుస్థాపన అనంతరం స్థానిక లక్ష్మిగార్డెన్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుబు పొన్నం లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి జిట్టా శ్రీకాంత్‌లు తెలిపారు.

# ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్లు సరిగ్గా ఉంచుకోవాలి : ట్రాఫిక్ సిఐ

**చౌటుప్పల్, జనవరి 4 ప్రభాతవార్త**

వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సిఐ విజయ్‌కుమార్, ఎం.విజయ్ మోహన్‌లు తెలిపారు. బుధవారం రాచకొండ సిపి దేవేంద్ర సింగ్ చౌహాన్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాస్‌ల సూచన మేరకు పట్టణంలో ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా, నంబర్ ప్లేట్లను చెడిపేసి తిరుగుతున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 72 మంది వాహన దారులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడిపితే మోటార్ వెయికిల్ చట్టం సెక్షన్ 80(ఎ)/177 ద్వారా కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. వాహనదారులు తమ వాహనాల నంబర్ ప్లేట్లు సరిగ్గా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జానయ్య, ఎఎస్ఐ ఇద్దయ్య, ట్రాఫిక్ సిబ్బంది తదితరులున్నారు.

# యాదాద్రీశుడి సేవలో రాచకొండ నూతన దేవేంద్రసింగ్ చౌహాన్

**యాదగిరిగుట్ట, జనవరి 04, ప్రభాతవార్త:**



యాదాద్రి క్షేత్రాన్ని బుధవారం రాచకొండ నూతన సీపీ దేవేంద్రసింగ్ చౌహాల్ సందర్శించారు. కొండ పైకి చేరుకున్న ఆయనకు భువనగిరి డీసీపీ నారాయణరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అక్కడి నుంచి గర్భాలయంలోని స్వయంభూ లక్ష్మీ నరసింహాస్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు సీపీకి వేదాశీర్వదం గావించగా, డీఈవో దోర్బాల బాస్కర్ లడ్డూ ప్రసాదం అందించారు. స్థానిక యాదగిరిగుట్ట ఏసీపీ కోట్ల నర్సింహారెడ్డితో పాటు పలువురు పోలీస్ ఉన్నతాదికారులు సీపీ వెంట ఉన్నారు.

# కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దైద రవీందర్

**నకిరేకల్,4జనవరి,ప్రభాతవార్త :**



పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్జార్జ్ దైద రవీందర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి పిఏసిఎస్ చైరమన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ దగాజుల సుకన్య, నాయకులు కొండ శంకర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్, ఎండి. యూసుఫ్, యూత్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు దేవిక, చణక్య తదితరులు పాల్గొన్నారు.